ధర్మ మంజరి

(మనుమార్గదిక్ప్రదర్శిని)

రచయిత

శ్రీ జటావల్లభుల పురుషోత్తము

తిరుమల తిరుపతి దేవస్థానములు

తిరుపతి

1994

ధర్మమంజరి

(మనుమార్గవిక్రప్రదర్శిని)

రచయిత:

శ్రీ జటావల్లభుల పురుషోత్తము

ప్రచురణ:

తిరుమల తిరుపతి దేవస్థానములు తిరుపతి

1994

DHARMAMANJARI
by
Jatavallabhula Purushottam

Edited by
D Nagasidda Reddi

T T D Religious Publications Series No 422

Copies 3000

Published by
Sri D V L N Murthy I A S
Executive Officer
T T Devasthanams Tirupati

Printed at
T T Devasthanams Press
Tirupati 517 507

ముందుమాట

మనుస్మృతినుంచి కొన్ని ముఖ్యమైన శ్లోకాల్ని గ్రహించి శ్రీ జటా భుల పురుషోత్తంగారు ధర్మమంజరి అనే పేరుతో ఈ గ్రంథాన్ని ంచారు ప్రాచీన భారతీయుల సాంఘిక రాజకీయ ధార్మిక సంబంధ న జీవితవిధానాల్ని తెలిసికొనడానికి స్మృతిగ్రంథాలెంతైనా తోడ్పడ ు శ్రుతుల (వేదముల) తర్వాత ప్రాధాన్యం వహించేవని స్మృతులే ని ధర్మశాస్త్రాలని కూడా వ్యవహరిస్తారు ఈనాడు మనకు రాజ్యాంగం శిరోధార్యమో ఆనాటి సమాజానికి ఈ స్మృతులు అలాంటివి

స్మృతిగ్రంథాల్లో మనుధర్మశాస్త్రం భారతదేశమంతటా అంగీకార గ్యమైన స్మృతి ఆచార నియమాలు రాజధర్మాలు కానున సంబంధ న విషయాలు వ్యవహార ప్రాయశ్చిత్త విధానాలు కర్మఫలాదుల రణ వర్ణాశ్రమవిధి విధానం మున్నగు విషయాలెన్నో ఇందులో నిర్దే శబడ్డాయి శ్రీ జటావల్లభుల పురుషోత్తంగారు నేటి సామాజిక వ్యవ అనుగుణమైన శ్లోకాల్ని మనుస్మృతినుంచి ఎన్నుకొని వాటిని సరళ న భాషలో సర్వజన సులభగ్రాహ్యంగా వ్యాఖ్యానించారు ధర్మ కం సామాజిక వ్యవస్థ మానవు డనుసరించవలసిన ధర్మాలు ఆచా ర వైశిష్ట్యం ఆధ్యాత్మిక సాధనాలు అనే విషయాలిందు చోటు చేసి న్నాయి మనువు కాలంనాటి కొన్ని ధర్మాలు కాలానుగుణ్యంగా ఈ డు ఆచరణ సాధ్యంకాకపోయినా ఆనాటి సమాజం ధర్మాన్ని ఎంత క్రమబద్ధంగా పాలించేదో మనం గుర్తించడానికి స్వార్థపూరితమైన మార్గంలో పయనిస్తూ వున్న నేటి సంఘం సక్రమమార్గంలో పురోగ ంచడానికి ఈ గ్రంథం కరదీపికలాగా ఉపయోగించగలదన్న విశ్వాసం తో తిరుమల తిరుపతి దేవస్థానములు దీన్ని ముద్రించింది ఈ ప్రయ త్నాన్ని ఆస్తిక మహాశయులు ఆదరించగలరని నమ్ముతున్నాం

తిరుపతి
5 2 1984

డి వి ఎల్ ఎన్ మూర్తి
కార్యనిర్వహణాధికారి
తిరుమల తిరుపతి దేవస్థానములు తిరుపతి

సూ చి క

ధర్మమంజరి

1 ధర్మవివేకము

సుఖమార్గమునకే ధర్మమార్గమని పేరు ధర్మ మాచరించుచున్నవాడు దుఃఖమనుభవించుటయు నధర్మ మాచరించువాడు సుఖమనుభవించుటయు లోకములో కన్పట్టుటలేదా యన యాచరించు ధర్మాధర్మములకు ఫలము వెంటనే సంభవింపకపోవచ్చును ఎప్పుడో చేసి ధర్మాధర్మముల కిప్పుడు ఫల మనుభవములోనికి రావచ్చును ఇప్పుడు చేయుచున్న ధర్మాధర్మములకు ఫల మిక ముందెప్పుడో యనుభవములోనికి రావచ్చును భౌతికప్రపంచములోకూడ నిది యనుభవము మన కన్పట్టుచున్నది నిన్నతిన్న యాహారవస్తువునకు ఫలము నిన్ననే కల్గలేదు నేడు కలుగుచున్నది పుణ్యపాపములకు సంబంధించిన ఫల చిరకాలమునకు విస్మృత గాని జన్మాంతరములో గాని లోకాంతరము గాని కల్గవనుటలో నాశ్చర్యము లేదు. వ్యవసాయము జరుగుచు భూమి యప్పటికప్పుడే ఫలింపదు కావున పాపులు సుఖము నుండుటను పుణ్యాత్ములాపదలతో నుండుటను చూచి యెవ్వడు ధర్మమువలన లాభము లేదనియు నధర్మమువలన హాని లేదని తలంపరాదు

నా ఽధర్మశ్చరితో లోకే సద్యః ఫలతి గౌరివ
శనై రావృత్తమానస్తు కర్తుర్మూలాని కృంతతి (4 1

అధర్మము చేసిన వెంటనే దాని ఫలము కన్పడక పోవచ్చు భూమి దున్నిన వెంటనే ఫలము నీయదు కదా! అధర్మము క్రమమ. ఫలోన్ముఖమై కర్తను సమూలముగా నాశనము చేయును

యదినాత్మని పుత్రేషు నచేత్ పుత్రేషు నప్తృషు
నత్వేవతు కృతో ఽధర్మ కర్తుర్భవతి నిష్ఫల (4

అధర్మము చేసిన వానికి తత్ఫలము స్వవిషయమునలో కాకపోం
నను కుమారుని విషయములో కాని మనుమని విషయములో కా
నుభవములోనికి వచ్చును అంతేకాని వ్యర్థముగా బోదు కావ
కాలాంతరమునగా ఫలము నపేక్షించి గాని దుఃఖమును తప్పించుకొనుట
గాని యధర్మమును చేయరాదు ఆ యధర్మమువలన వచ్చు దుఃఖమిం
కంటె మిక్కుటముగా నుండును

నసీదన్నపి ధర్మేణ మనోఽధర్మే నివేశయేత్
అధార్మికాణాం పాపానామాశువశ్యన్ విపర్యయమ్ (4-171

ధర్మముతో నున్నవాడు దారిద్ర్యాదులచే బాధపడుచున్నన
ధర్మమందు బుద్ధిని చొరనీయకూడదు ధర్మమును వీడుటచే దుఃఖమ
పోయి సుఖము వచ్చునని తలంపరాదు అధార్మికులు చేయు పావమ
ను కలుగబోవు దుఃఖమును గురించి యాలోచింపవలయును

అధార్మికో నరో యోహి యస్య చాప్యనృతం ధనమ్
హింసారతశ్చ యో నిత్యం నేహాసౌ సుఖమేధతే (4-171

ఎవడు ధర్మహీనుడో ఎవడు అన్యాయముచే ధనమును సంప
ంచునో ఎవడు హింసాపరుడో వానికి సుఖముండదు

ఏ కర్మకు నెంతకాలము పోయిన పిమ్మట నే లోకములో నే జన
ములో నే విధమైన ఫలము వచ్చునో యెరిగిన మహామహులు ధరా
ర్మములను గురించిన విజ్ఞానమును మన కందజేసి యున్నారు
వేదమే మూలముగా గల యీ విజ్ఞానము ధర్మశాస్త్రములలోను పురా
ములలోను సర్వజన సులభముగా ప్రతిపాదింపబడి యున్నది అపా
మైన యీ విజ్ఞానముయొక్క సంగ్రహస్వరూపము మనుస్మృతి
గంథము మానవులకు శుభప్రదము మరియు జనహోసాది సత్కార
ధకమగుటచే శ్రేషమయినది బుద్ధిని వృద్ధిపొందించునది మోక్ష
ాయ బోధకమైనది కావున సర్వోత్కృష్ట మయినది

ఇదం స్వస్త్యయనం శ్రేష మిదం బుద్ధి వివర్ధనమ్
ఇదం యశస్యమాయుష్య మిదం నిశ్శ్రేయసంపరమ్ (1 108

వేదములు వేదవిరుద్ధములు గాని స్మృతులు వేదస్మృతులకు ద్ధము కాని సదాచారము- ఇవి ధర్మమును నిరయించుకొనుట కాధార లు వీని నెన్నటికిని ధిక్కరింపరాదు వీనికి వ్యతిరేకముగా నుండ వరకు మాత్రమే మనస్తృప్తి ప్రకారము నడచుకొనవచ్చును

వేదస్మృతి స్సదాచారః స్వస్య చ ప్రియమాత్మనః
ఏతచ్చతుర్విధం ప్రాహుః సాక్షాద్ధర్మస్య లక్షణమ్ (2-13)

భారతదేశము ధర్మభూమి

ధర్మాచరణబుద్ధి గలవారికి భారతదేశమే వాసయోగ్యమని మను తివలన తెలియుచున్నది (ఆధునిక ప్రాచ్యపాశ్చాత్య ప్రముఖుల లోను నిష్పక్షపాత విమర్శకుల దృష్టిలోను కూడ భారతదేశము కముగాను ఆధ్యాత్మికముగాను ఎల్లదేశములలోను మిన్నయని భారతీయ వైభవము చిత్రశతకము మున్నగు గ్రంథములలో పించి యున్నాను)

మనువు భారతదేశములోని నాలుగు భాగములను పేర్కొనినాడు బ్రహ్మావర్తము 2 బ్రహ్మర్షిదేశము 3 మధ్యదేశము 4 ఆర్యా ము ఈ నాల్గింటిని చెప్పిన పిమ్మట కృష్ణమృగము (నల్లలేడి) ంచు ప్రదేశమంతయు యజ్ఞియభూమి యని చెప్పినాడు కృష్ణ గము పై నాలుగు ప్రదేశములలోనే కాక మిగిలిన భారతదేశమం తటను తిరుగును కావున భారతదేశమంతయు యజ్ఞియ భూమి ము ప్రత్యేకముగా పేర్కొనబడిన నాల్గు ప్రదేశములును విశేషముగా భూము లని తాత్పర్యము

సరస్వతీ దృషద్వత్యో ర్దేవనద్యోర్య దన్తరమ్
తం దేవనిర్మితం దేశం బ్రహ్మావర్తం ప్రచక్షతే (2-17)

సరస్వతి దృషద్వతి యను రెండు పుణ్యనదుల నడుమగల దివ్య దేశమును బ్రహ్మావర్తమని చెప్పుదురు

కురుక్షేత్రం చ మత్స్యాశ్చ పాంచాలాః శూరసేనకాః
ఏష బ్రహ్మర్షిదేశో వై బ్రహ్మావర్తా దనన్తరః (2-18)

ఏతద్దేశ ప్రసూతస్య సకాశా దగ్రజన్మన
స్వం స్వం చరిత్రం శిక్షేరన్ పృథివ్యాం సర్వమానవా (2-20

కురుక్షేత్రము మత్స్యదేశము పాంచాలము శూరసేనము ఇవి కలసి బ్రహ్మర్షిదేశ మనబడును ఇది బ్రహ్మావర్తము నానుకొని యున్నది (ప్రపంచములోని అన్ని దేశములవారును ఈ దేశములో జన్మించిన బ్రాహ్మణునివలన తమ తమ యాచారములను తెలిసికొనవల యును)

హిమవ ద్విన్ధ్యయోర్మధ్యం యత్ప్రాగ్వినశ నాదపి
ప్రత్యగేవ ప్రయాగాచ్చ మధ్యదేశః ప్రకీర్తిత (2-21)

హిమవ ద్వింధ్య పర్వతములకు మధ్యగాను సరస్వతీ నద్యంత న ప్రదేశమునకు తూర్పుగాను ప్రయాగకు పశ్చిమముగను ఉన్న శము మధ్యదేశ మనబడును

అ సముద్రాత్తు వై పూర్వా దా సముద్రాత్తు పశ్చిమాత్
తయో రేవాన్తరంగిర్యోరార్యావర్తం విదుర్బుధాః (2-22)

తూర్పు పడమరల సముద్రపర్యంతము వ్యాపించి వింధ్యహిమా లయముల మధ్యమున్న దేశమును ఆర్యావర్తమని పండితులు చెప్పుదురు

కృష్ణసారస్తు చరతి మృగోయత్ర స్వభావతః
సజ్ఞేయో యజ్ఞియో దేశో మ్లేచ్ఛదేశ స్త్వతః పరః (2-2)

కృష్ణసార మను నల్లనిలేడి ఏ ప్రదేశములో స్వభావముగానే సగునో అది యజ్ఞార్హమైన ప్రదేశము మిగిలిన ప్రదేశములు మ్లేచ్ఛ శము లనబడును

ఏతాన్ ద్విజాతయో దేశాన్ సంశ్రయేరన్ ప్రయత్నతః
శూద్రస్తు యస్మిన్కస్మిన్వానివసే ద్వృత్తికర్శిత (2-24)

ఈ దేశములను – బ్రహ్మావర్తము బ్రహ్మర్షిదేశము మధ్యదేశము ్యవర్తము అనువానిని మరయు కృష్ణమృగము తిరుగు ఇతర దేశములను ద్విజులు ప్రయత్నపూర్వకముగానైనను ఆశ్రయింపవల ంను ఇతరులుకూడ ఈ ప్రదేశములలోనే నివసింపవలయును కాని

త్రీ లేక బాధపడునపుడు వాతడు ఇతర దేశముల కేగవచ్చును (కృష గము ఈ నాల్గుదేశములలోను దక్షిణ భారతములోను తప్ప ప్రపంచలో మరి ఏ దేశములోను స్వాభావికముగా నుండదు కావున నతదేశమే చాతుర్వర్ణ్యమువారికిని ముఖ్యముగా నివాసయోగ్యము) అదియే గాక భారతేతరదేశములలోను భారతదేశములో బ్రాహ్మణుల ఎట్టిప్రాంతములలోను స్థిరనివాస మేర్పరచుకొన్న చాతుర్వర్ణ్యమునకి ఉపనయనాది సంస్కారములు జరుగుటకును సదాధర్మ పరిలనమునకును అవకాశ ముండదు కావున వర్ణభ్రష్టత్వము సంభవింను కొందరు క్షత్రియులా రీతిగా వృషలత్వము చెందినారని మనువు ప్పుచున్నాడు

శనకైస్తు క్రియాలోపాదిమాః క్షత్రియ జాతయః
వృషలత్వం గతాలోకే బ్రాహ్మణాఽదర్శనే న చ

పౌండ్రకా శ్చౌడ్ర ద్రవిడాః కాంభోజా యవనా శ్శకాః
పారదా పహ్లవాశ్చీనాః కిరాతాదరదా ఖశాః (10-43 44

పౌండ్రక చౌడ్ర ద్రవిడ కాంభోజ యవన శక పారద పహ్లవ న కిరాత దరద ఖశదేశములందు నివసించిన క్షత్రియులు బ్రాహ్మర్శనములేనివారై ఉపనయనాది సంస్కారహీనులై క్రమముగా వృత్వము చెందిరి (నివాసదేశమునకును ధర్మానుష్ఠానమునకును ఇసంబంధము కలదు)

చతుర్యుగములు — ధర్మస్థితి

చతుష్పాత్సకలో ధర్మః సత్యం చైవ కృతేయుగే
నా ఽధర్మేణా ఽగమః కశ్చిన్మనుష్యాన్ప్రతివర్తతే (1-81

కృతయుగములో ధర్మము నాలుగు పాదములతో నడచును సత్యము కూడ నంతియే ఆ యుగములో నధర్మముచేత ధనసంపాదము మున్నగు దోషములు మనుష్యులలో పుట్టవు (ఇట ధర్మము గురించి చెప్పి మరల సత్యమును గురించి ప్రత్యేకముగా చెప్పటచేత ధర్మము అన్నింటిలోను సత్యమునకుగల ప్రాధాన్యము తెలియచున్నది)

ఇతరేష్వాగమా ద్ధర్మః పాదశస్త్వవరోపితః
చౌరికానృత మాయాభి ర్ధర్మశ్చాపైతి పాదశః (1-82)

త్రేతా ద్వాపర కలియుగములలో ధనాదిసంపాదనము అధర్మము నగుటవలన అట్టి అధర్మార్జిత ధనాదులచే చేయబడు యజ్ఞాది ం యుగమున కొకపాదము చొప్పున క్రిందికి దిగిపోవుచుండును యుగములో ధర్మము ముప్పాతికపాలును ద్వాపరములో సగ కలిలో నాల్గవ వంతును నిలిచియుండును దొంగతనము ను మోసము మున్నగు వానిచేతకూడ ధర్మముయొక్క ఒక్కొక్క ం క్రమముగా ప్రతియుగములోను లోపించును

ధర్మము తగిపోవుటకు చౌర్యము అసత్యము మాయ అక్షతము చ్చుట చెప్పుటచే మనువు మతములో నిదియెంత పెద్దదోషములో త్రనము, సత్యము అస్తేయము ఎంత గొప్పధర్మములో స్పష్ట న్నది

తప పరం కృతయుగే త్రేతాయాం జ్ఞాన ముచ్యతే
ద్వాపరే యజ్ఞమేవాహు ర్దానమేకం కలౌ యుగే (1-86)

అన్ని యుగములలోను తపస్సు బ్రహ్మజ్ఞానము యజ్ఞము ం అనునవి ధర్మములేయైనను కృతయుగములో తపస్సు త్రేతా ములో జ్ఞానము, ద్వాపరములో యజ్ఞము కలిలో దానము ముఖ్య గొప్ప ధర్మములు

ధర్మ మొక్కటియే మిత్రము

ధర్మము తప్ప మరియేదియు నమ్మదగిన మిత్రము కాదు.

ఏకః ప్రజాయతే జంతురేక ఏవ ప్రలీయతే
ఏకో ఒనుభుఙ్క్తే సుకృత మేక ఏవచ దుష్కృతమ్ (4-240)

మానవుడు పుట్టినప్పుడు ఒక్కడే పుట్టుచున్నాడు మరణించునపుడు ంటరియే తన పుణ్యమును పాపమును తా నొక్కడే అనుభవించు ను

మృతం శరీర ముత్సృజ్య కాష్ఠలోష్ఠసమం క్షితౌ
విముఖా బాంధవా యాంతి ధర్మస్త మనుగచ్ఛతి (4-241)

కట్టెవంటియు మట్టిపెల్లవంటియు మృతకళేబరమును శ్మశానములో విడిచి బంధువు లింటికి పోవుదురు ఆ పైని కూడ వచ్చునది ధర్మము మాత్రమే

నాముత్రహి సహాయార్థం పితామాతా చ తిష్ఠత
న పుత్రదారా న జ్ఞాతి ర్ధర్మ స్తిష్ఠతి కేవలః (4-239)

పరలోకమున సహాయముకొఱకు తల్లిదండ్రి యుండరు భార్యాపుత్రులుండరు జ్ఞాతి యుండడు కేవలము ధర్మమే యుండును

ధర్మం శనైః సంచినుయా ద్వల్మీక మివపుత్తికాః
పరలోక సహాయార్థం సర్వభూతా న్యపీడయన్ (4-238)

పురుగులు పుట్టకొరకు మట్టిని సమకూర్చుకొనునట్లు మానవుడు పరలోకసహాయము కొరకై ధర్మమును నెమ్మదిగా సమకూర్చుకొనవలెను ప్రాణిని బాధపెట్టకుండ సమకూర్చుకొన వలయును (మను మతములో భూతదయ యెంత ముఖ్యమో దీనివలన తెలియుచున్నది)

తస్మాద్ధర్మం సహాయార్థం నిత్యం సంచినుయాచ్ఛనైః
ధర్మేణ హి సహాయేన తమస్తరతి దుస్తరమ్ (4-242

కావున ఎల్లప్పుడును సహాయముకొరకై ధర్మము నెమ్మదిగ సంపాదించుకొనుచుండ వలయును ధర్మ మనెడు సహాయముచే దుస్తరమైన తమస్సును మానవుడు దాటగలుగును

ధర్మప్రధానం పురుషం తపసా హతకిల్బిషమ్
పరలోకం నయ త్యాశు భాస్వంతం ఖశరీరిణమ్ (4-243

తపస్సుచేత పోగొట్టబడిన పాపము గల్గినట్టియు ధర్మప్రధానుడైనట్టియు బ్రహ్మస్వరూపుడైనట్టియు పురుషుని అతని ధర్మమే దివ్యలోకములకు తీసికొనిపోవును

ధర్మము మానవుని ఉద్ధరించుట ఎంత సత్యమో అధర్మము ానవుని ముంచివేయుట అంత సత్యము ధర్మశబ్దములోనే యీ ుకరము కలదు మానవుని మంచిస్థితిలో నిలబెట్టునది ధర్మము ధరతి రయతీతి వా ధర్మః ధారణాత్ ధర్మ మిత్యాహు ఇత్యాది నిర్వచ ము లీ యర్థమునే తెలుపును

ధర్మ ఏవహతో హంతి ధర్మో రక్షతి రక్షిత
తస్మాద్ధర్మో న హంతవ్యోమానో ధర్మోహతో ఒవధీత్ (౯ 15)

ధర్మము కొట్టబడినదై మనలను కొట్టివేయును రక్షింపబడినదై నలను రక్షించును కావున ధర్మము ఉల్లంఘింపదగినది కాదు ర్మము కొటివేయబడకుండు గాక। మనల నది అణచివేయకుండు గాక।

కావున ధర్మ మొక్కటియే సర్వకాలములలోను తోడ్పడు మిత్రము

ఏక ఏవ సుహృద్ధర్మో నిధ నేప్యనుయాతి య
శరీరేణ సమంనాశం సర్వమన్యద్ధిగచ్ఛతి (8-17)

మరణానంతరము కూడ విడిచిపెట్టకుండ వచ్చునది ధర్మము అది ుక్కటియే నిజమైన మిత్రము మిగిలిన ధన వస్తు వాహనాదికమే క బంధువర్గము కూడ శరీరముతోపాటే మానవుని విడిచిపెటిపోవును

కర్మఫలము

ధర్మాధర్మముల వలన గలుగు సుఖదు ఖఫలముల నవశ్య మనుభ ుపవలసి యుండును సర్వకర్మ ఫలప్రదాతయైన పరమేశ్వరునకు లియకుండ రహస్యాతి రహస్యముగ కూడ నెవడు నే పాపమును చేయ లదు సహస్రాక్షస్సహస్రపాత్ అని చెప్పబడు సర్వేశ్వరు డన్నిం ని చూచుచునేయుండును సూర్యచంద్రులు పరమేశ్వర నేత్రములుగా ింప డిరి అట్లే పృథివ్యాదులు పరమేశ్వర శరీరముగా నరింపబడి ని పృథివి ఆకాశము జలము హృదయము చంద్రుడు సూర్యుడు ుముడు వాయువు రాత్రి ఉభయ సంధ్యలు ధర్మము అనునవి ర్వకర్మలకును సాక్షులు

ద్యౌర్భూమిరాపో హృదయం చంద్రార్కాగ్ని యమానిలా
రాత్రిస్సంధ్యే చ ధర్మశ్చ వృత్తజ్ఞా స్సర్వదేహినామ్ (8-86)

శుభాశుభఫలం కర్మ మనోవాగ్దేహ సంభవమ్
కర్మజాగతయో నృణాముత్తమాధమమధ్యమా (12-3)

మనస్సుచేతను వాక్కుచేతను శరీరముచేతను చేయబడు కర్మ శ్రవిహితమైన దగుచో సుఖమును శాస్త్రనిషిద్ధమైన దగుచో దుఃఖము తెచ్చిపెట్టును ప్రాణులకు గలుగు ఉత్తమాధమ మధ్యమగతులు రు చేసికొన్న కర్మవలననే కలుగును ఇచట కర్మ యనగా సంకల్పించుట ఊహించుట ధ్యానించుట మాట్లాడుట శరీరముతో వ్యవహరించుట మున్నగువాని కన్నింటికిని వర్తించును కావున పవిత్రభావములు విత్ర సంకల్పములు పవిత్ర వాక్కులు పవిత్ర చేష్టలు అలవరచుకొన నవి ఇందులకు కొన్ని యుదాహరణములు :

పరద్రవ్యేష్వభిధ్యానం మనసాఽనిష్టచింతనమ్
వితథాఽభినివేశశ్చ త్రివిధం కర్మమానసమ్ (12-5)

ఇతరుల సొత్తును హరింపవలయు నను ఆలోచన పాపకర్మలను నస్సుచే సంకల్పించుట పరలోకము లేదనియు మనస్సే ఆత్మ నియు తలంచుట ఇవి మూడు విధములైన మానసకర్మలు ఇవి శుభఫలమును గలిగించును వీనికి వ్యతిరేకములైన మానసకర్మలు నగా పరులకు లాభమును కోరుట పుణ్యకర్మలను చేయవలయునని ంకల్పించుట పరలోక మున్నదనియు పరమేశ్వరు డున్నాడనియు శ్చయించుకొనియుండుట ఇవి శుభఫలము నొసంగు మానసికకర్మలు

పారుష్య మనృతం చైవ పైశున్యం చాపి సర్వశః
అసంబద్ధ ప్రలాపశ్చ వాఙ్మయం స్యాచ్చతుర్విధమ్ (12-6)

ఎదుటివానికి కష్టము కల్గునట్లు మాట్లాడుట అసత్యము పల్కుట టున ఇతరులపై కొండెములు చెప్పుట అనవసరముగ నితరుల గొడవ ము చెప్పుకొనుట ఇవి నాలుగు విధములయిన వాచిక కర్మలు వీని లన అశుభము వచ్చును మృదువుగా మాట్లాడుట సత్యమునే పల్కుట

పరుల సద్గుణములను ప్రశంసించుట ఆసనసర ప్రసంగముల
పెట్టుట ఇవి నాలుగును శుభఫలము గల్గించు వాచికకర్మలు

అదత్తానా ముపాదానం హింసా చైవా విధానతః
పరదారోప సేవాచ శారీరం త్రివిధం స్మృతమ్

ఇతరుల సొమ్మును అపహరించుట వేదశాస్త్రానుమతి హింస గావించుట పరస్త్రీ సంపర్కము ఈ మూడు విధములై కర్మలు అశుభఫలము నిచ్చును ఏతద్వ్యతిరిక్త కర్మలు శుభ దానగును

మానసం మనసైవాయ ముపభుంక్తే శుభాశుభమ్
వాచావాచాకృతం కర్మ కాయేనైవచ కాయికమ్

మనస్సుచేత చేసిన పుణ్యపాపముల ఫలమును మనసు
అనుభవింపవలసి యుండును వాక్కుచేత చేసిన పుణ్య పా
శుభాశుభ ఫలమును వాక్కుచేతనే అనుభవింపవలసి యుండును శ
చేత చేసిన పుణ్యపాపకర్మల శుభాశుభఫలమును శరీరముచేతనే
వింపవలసి యుండును

శరీరజైః కర్మదోషైర్యాతి స్థావరతాం నర
వాచికైః పక్షిమృగతాం మానసైరంత్యజాతితామ్ (

ఎవడు శరీరముచేత మిక్కుటమైన పాపములను చేయునో
తరుగుల్మలతాది జన్మను పొందును ఎవడు వాక్కుచేత బహుళపా
లను చేయునో వాడు పశుపక్ష్యాది జన్మను పొందును ఎవడు మ
చేత హెచ్చుగా పాపములను చేయునో వాడు చండాలాది జ
పొందును (స్త్రీలు పాపఫలముగా తిర్యగ్యోనులయందు జన్మిం
స్త్రీత్వములోనే జన్మింతురని మనువు చెప్పుచున్నాడు) (1!

ఈ జన్మలో అనుభవింపబడు రూపవైకల్యాదులకు కారణము
జన్మలోని పాపములైనను కావచ్చును పూర్వజన్మలోని పాపములై
కావచ్చును

ఇహ దుశ్చరితైః కేచిత్కేచిత్పూర్వకృతైస్తథా
ప్రాప్నువన్తి దురాత్మానో నరారూప విపర్యయమ్ (11 48)

ఈ రీతిగా పుణ్యకర్మలకు శుభఫలములను పాపకర్మలకు అశుభఫల అనుభవింపవలసి యుండును

మానవజన్మ సార్థక్యము

ధర్మాచరణావకాశ ముండుటవలననే మానవజన్మ శ్రేష్ఠమైనది

భూతానాం ప్రాణినః శ్రేష్ఠాః ప్రాణినాం బుద్ధిజీవినః
బుద్ధిమత్సు నరాః శ్రేష్ఠాః నరేషు బ్రాహ్మణాః స్మృతాః
బ్రాహ్మణేషు చ విద్వాంసో విద్వత్సు కృతబుద్ధయః
కృతబుద్ధిషు కర్తారః కర్తృషు బ్రహ్మవేదినః (1–96 97)

స్థావరజంగమములలో కదలికలేని వానికంటె కదలికగలవి గొప్పవి ది సుఖమైనను వాని కష్టనష్ట ద్యనుభవములోనికి వచ్చును గుల్మ లతాదులకును సుఖదుఃఖానుభూతియున్నను అది ప్రకటము మనువు చెప్పియున్నాడు) ఆ ప్రాణులలోను బుద్ధి నుపయోగించి ం అనుభవింపగల్గు పశుపక్ష్యాదులు గొప్పవి బుద్ధిగల ఈ ప్రాణుల ధర్మాధర్మజ్ఞానముగల మనుష్యులు శ్రేష్ఠులు వీరు ధర్మము వలన సుఖము పొందగల్గుదురు అధర్మమునువీడి దుఃఖమును తప్పించు లగుదురు ఆ నరులలోను బ్రాహ్మణులు శ్రేష్ఠులు బ్రాహ్మణుల ధర్మస్వరూపమును పూర్తిగా తెలిసిన విద్వాంసులు గొప్పవారు రను వైదికధర్మమందు శ్రద్ధగలవారు ఘనులు వారిలోను ఆ ం వాచరించువారు ఉత్కృష్టులు ఆ యాచరించు వారిలోను కామములతో ఆచరించు వారికంటె మోక్షాపేక్షతో నిష్కామముగా ంచి బ్రహ్మజ్ఞానము పొందినవారు శ్రేష్ఠులు కావున సర్వప్రాణుల శ్రేష్ఠత్వ మనునది ధర్మమును బట్టియే నిరయింపబడును

కావున మానవజన్మ కల్గిన పిమ్మట బుద్ధి నుపయోగించి జ్ఞానము పొందదగిన యానందమును పొందవలయును శాస్త్రోక్త కర్మల

నాచరించి స్వర్గాది పుణ్యలోకములను ఉత్తమ జన్మలను పొం(
ప్రయత్నించ వలయును. ఆ శాస్త్రోక్త కర్మలనే నిష్కామముగా
రించి చిత్తశుద్ధిని తద్ద్వారా మోక్షమును పొందుటకు యత్నించుట
కంటెను ప్రశస్తమైనది

బ్రాహ్మణు డితరులకంటె ఐహికభోగములను తక్కువగా న
వించి ఆముష్మిక శ్రేయస్సాధనములను ఎక్కువ నాచరింపవలయ
ననుట తాత్పర్యము

బ్రాహ్మణస్య తు దేహోయం నోపభోగాయ కల్పతే
తపసే బహురూపాయ ప్రేత్యానంత సుఖాయచ

బ్రాహ్మణశరీరము భోగములకొఱకు తగదు. బహువిధము
తపస్సులను చేసి మరణానంతరము అనంత సుఖమును సంపాది
కొనుటకు తగియున్నది (పై నుదాహరింపబడిన 1-98 శ్లోకము
బ్రాహ్మణశ్రేష్ఠ్యమున కిది కారణము)

మోక్షసాధనము

యజ్ఞ దాన తప కర్మాత్మకమైన ధర్మము స్వర్గకాములకు మాత్ర
కాక మోక్షకాములకు కూడ అనుషేయమే యని భగవద్గీత చెప్పాచు
యంశము మనుస్మృతిలో కూడా కన్పట్టుచున్నది. ధర్మాచరణము చె
ప్రతిబంధములను తొలగించును

సర్వభూతేషు చాత్మానం సర్వభూతాని చాత్మని
సమం పశ్య న్నాత్మయాజీ స్వారాజ్య మధిగచ్ఛతి (12-

సర్వభూతములయందును ఒకే యాత్మ యున్నదనియు
నాత్మయందే సర్వభూతములు నున్నవనియు గుర్తించుచు సర్వక
లను బ్రహ్మార్పణముగా చేయువాడు మోక్షమును పొందును (ఇట్టి
వైదిక కర్మయోగ మగుచున్నది. అనగా బ్రహ్మప్రాప్తి కుపాయము
చున్నది)

వైదికే కర్మయోగే తు సర్వాణ్యేతా న్యశేషతః
అంతర్భవంతి క్రమశ స్తస్మిన్ స్తస్మిన్ క్రియావిధౌ (12-87)

ఈ కర్మయోగమందు మోక్షఫలము మాత్రమేకాక ఐహికాముష్మిక సుఖములన్నియు నిమిడియున్నవి

సుఖాభ్యుదయికం చైవ నైః శ్రేయసిక మేవచ
ప్రవృత్తం చ నివృత్తం చ ద్వివిధం కర్మవైదికమ్ (12-88)

వైదికకర్మ రెండు విధములు: ప్రవృత్త కర్మ నివృత్త కర్మ ది సుఖముల నిచ్చి సంసారములో నిలబెట్టునది ప్రవృత్తకర్మ క్షము నిచ్చునది నివృత్త కర్మ

ప్రవృత్తకర్మ స్వర్గాదివాంఛలతో చేయబడును నివృత్తకర్మ జ్ఞానాభిలాషతో చేయబడును

ఇహచాముత్ర వా కామ్యం ప్రవృత్తం కర్మకీర్త్యతే
నిష్కామం జ్ఞానపూర్వంతు నివృత్తముపదిశ్యతే (12-89)

ఈ లోకములో కాని స్వర్గాదిలోకములలో కాని సుఖము ననుభ వవలయునను కోరికతో చేయబడు కర్మ ప్రవృత్తకర్మ యనబడును కమముగాను జ్ఞానాభ్యాసపూర్వకముగాను ఆచరింపబడు కర్మ త్తకర్మ మనబడును (దీనికిని శ్రీశంకరులు వాడిన పరిభాషకును ము గుర్తింపబడినది నిష్కామకర్మకు ప్రవృత్తిధర్మమనియు వైరా దికమునకు నివృత్తిధర్మ మనియు జగద్గురువులు వాడిన పరిభాష)

ప్రవృత్తం కర్మసంసేవ్య దేవానామేతి సామ్యతామ్
నివృత్తం సేవమానస్తు భూతాన్యత్యేతి పంచవై (12-90)

ప్రవృత్తకర్మ నాచరించుటవలన సామాన్యమైన ఐహికాముష్మిక ఖములు కలుగుటయే గాక దేవతలతో సమానత్వము కూడ కల్గును త్తకర్మ నాచరించువాడు తుదకు శరీరోత్పత్తికి కారణములైన పంచ తములను అతిక్రమించును అనగా మోక్షము పొందును

ఇహపరలోక సుఖములను పొందుటకైనను నిత్యనిరతిశయానందాత్మకమైన మోక్షస్థితిని పొందుటకైనను ధర్మాచరణసాధన ము-నిష్కృష్టార్థము



2 సామాజికవ్యవస్థ

ప్రవంచములో భారతదేశమునకు ప్రతిష్ఠ తెచ్చిన వానిలో మను
ఒకటి మానవు లొకరిపట్ల నొక రవలంబింపవలసిన ప్రవర్తన
సము మనుస్మృతిలో విపులముగా నిర్దేశింపబడి యున్నది మృదు
ం దయ ప్రేమ సాత్త్వికత మున్నగు మహోన్నత గుణములతో
పుల మత్తేజింప చేయగల సమాజమర్యాదాప్రణాళిక మనువులో
బడుచున్నది ఏ కాలము వారికయినను ఏ దేశమువారి కయినను
దీయముతైన యుపదేశము లిందు మిక్కుటముగా నున్నవి

ప్రాచీన ధర్మాచార్యులు వ్యక్తులకొరకే ముఖ్యముగా ధర్మోపదేశము
రు కాని సమాజముకొఱకు కాదు. అనగా సమాజ మేదో నిర్దిష్టస్థితి
కి వచ్చువరకు వ్యక్తులు తమ ధర్మమును నిర్వహింప నక్కరలేని
స్థను గాని సమాజమును మార్చుటకే వ్యక్తులు నిరంతరము కృషి
నుండ వలయునను సందర్భమును కాని ప్రాచీనధర్మాచార్యులు
ల్పించలేదు. ఉత్తమవ్యక్తులతో ఉత్తమసమాజ మేర్పడునను
ంతముమీదనే వారి బోధలు సాగినట్లు కన్పించును సనుషివ్యవస్థ
పేక్షింపబడినదని దీని యర్థము కాదు

ఎవ్వరిని అవమానింపరాదు

ఎవ్వరి మనస్సునకు నొప్పింపకుండుట సమాజధర్మములలో మొద
ఎదుటివాడు బాధను కల్గించినను వానివట్ల కఠినోక్తులను వల్క
వాని ప్రాణమును నొప్పింపరాదు. ఎవ్వరికిని ద్రోహము చేయు
ల్పనను కొందరాదు ఇతరులకు తనవలన హాని కల్గునను భయ
ం కల్గింపరాదు ఈ యాదేశములకు విరుద్ధముగా ప్రవర్తించుట
లోకప్రాప్తికి ప్రతిబంధకము

నారుంతుదస్యా దార్తోఽపి న పరద్రోహ కర్మధీః
యయాస్యోద్విజతేవాచా నాలోక్యాంతాముదీరయేత్ (2 161)
అహింసయైవ భూతానాం కార్యం శ్రేయోఽనుశాసనమ్
వాక్చైవ మధురా శ్లక్ష్ణా ప్రయోజ్యా ధర్మమిచ్ఛతా (2 159)

ఎదుటివానికి లాభము కలిగించు విషయము నుద్దేశిం
వానికి బాధను కలింపకూడదు మధురవాక్కులతోనే చె
గుండె యదురునట్లు చెప్పకూడదు

నేను వానిని అవమానపరచి వేసినాను వీనిని పిస్గుం
అని గర్వించువాడు వివేకహీనుడు, చివరకు నశించుపా
ంచినవాడే కాని యవమానింపబడినవాడు కాదని మను
ౢడు

సుఖం హ్యవమతః శేతే సుఖం చ ప్రతిబుధ్యతే
సుఖం చరతిలోకే஽స్మి న్నవమంతా వినశ్యతి

అవమానము పొందినవాడు సుఖముగా నిద్రపోవును ను
ంను అవమానించినవాడు పాపఫలము ననుభవింపక
వాడే నశించును

ఎవ్వరిని ఆక్షేపింపకూడదు

జన్మాంతరమందు చేసికొన్న పాపమునకు ఫలితము
కలిగిన లోపములకు కాని హైన్యమునకు కాని ఎవ్వరిని ఆ
వార్ధక్యముతో బాధపడువారిని కూడ ఆక్షేపింపరాదు

హీనాంగా నతిరిక్తాంగాన్ విద్యాహీనాన్ వయోధికాన్
రూపద్రవ్య విహీనాంశ్చ జాతిహీనాంశ్చ నాక్షిపేత్ (

అవయవలోపము కలవారిని అవయవాధిక్యము కల
విహీనులను వృద్ధులను కురూపులను దరిద్రులను పి
ఆక్షేపింపకూడదు

పదిమందిచేత ధాహాహా యనిపించుకొనవలెనను బుద్ధితో
ం గోరుట నింద్యము

సమ్మానాత్ బ్రాహ్మణోనిత్య ముద్విజేత విషాదివ. (

బ్రాహ్మణుడు విషమువల్లనుండి వలె సమ్మానమునుండి భ

బ్రాహ్మణుని నిమిత్తముగా చెప్పబడిన యిట్టి నియమములు అన్ని
ములవారికిని వర్తించునని మనుస్మృతిలోనే మరొకచోట చెప్పబడి
(10-123)

పెద్దలపట్ల గౌరవము

ఆచార్యం చ ప్రవక్తారం పితరం మాతరం గురుమ్
న హింస్యాత్ బ్రాహ్మణాన్ గాశ్చ సర్వాంశ్చైవ తపస్వినః
(4-162)

ఉపనయనము చేసిన ఆచార్యుని వేదార్థము చెప్పగల విద్వాం
ని తల్లిని తండ్రిని గురువును బ్రాహ్మణులను తపస్వులను వ్యతి
౦చి వారి మనస్సులను నొప్పింపరాదు

ఆచార్యశ్చ పితా చైవ మాతా భ్రాతా చ పూర్వజః
నార్తేనాప్యవమంతవ్యా బ్రాహ్మణేన విశేషతః

ఆచార్యో బ్రాహ్మణో మూర్తిః పితా మూర్తిః ప్రజాపతేః
మాతా మూర్తిః పృథివ్యాస్తు భ్రాతా స్వో మూర్తిరాత్మనః

తయోర్నిత్యం ప్రియం కుర్యా దాచార్యస్య చ సర్వదా
తేష్వేవ త్రిషు తుష్టేషు తపస్సర్వం సమాప్యతే

తేషాం త్రయాణాం శుశ్రూషా పరమం తప ఉచ్యతే
న తై రనభ్యనుజ్ఞాతో ధర్మమన్యం సమాచరేత్
(2-225, 26, 28 29)

ఆచార్యుడు తల్లి తండ్రి అన్న వీరు ఎన్నడును అవమానింప
గినవారు కారు వారివల్ల బాధ కల్గినను వారి నవమానింపరాదు ఈ
ర్మము బ్రాహ్మణునకు మరింత ముఖ్యము ఆచార్యుడు బ్రహ్మ తండ్రి
పజాపతి తల్లి పృథివి సోదరుడు తన స్వరూపమే తల్లి తండ్రి
చార్యుడు వీరి కెల్లప్పుడును సంతోషము గల్గింపవలెను దానివలన
ర్వతపస్సు చేసినట్లగును వీరి యనుమతి లేకుండ ఏ ధర్మమును
యరాదు

ఒక్క జన్మలోని తలిదండ్రుల ఋణమును తీర్చుకొనుటకై న అనేకజన్మలు చాలవనియు అంత క్లేశమును పుత్రునికొరకు తలిదండ్ర పడుదురనియు మనువు ఇట్లు చెప్పుచున్నాడు

యం మాతా పితరౌ క్లేశం సహేతే సంభవే నృణామ్
న తస్య నిష్కృతి శ్శక్యా కర్తుం వర్ష శతైరపి (2.2

పెద్దల సేవ

ఊర్ధ్వం ప్రాణాహ్యుత్క్రామంతి యూనః స్థవిర ఆగతే
ప్రత్యుత్థానాభివాదాభ్యాం పునస్తాన్ ప్రతిపద్యతే (2.1

వయోవిద్యాదులచే అధికుడైనవాడు వచ్చుచుండగా చిన్నవా భయముచే ప్రాణములు పైకిపోవును ఆయనకు ఎదురుగా వెళ్ళి న స్కరించిన తర్వాత యువకుడు తిరిగి ప్రాణములను పొందును

అభివాదన శీలస్య నిత్యం వృద్ధోపసేవిన
చత్వారి పరివర్ధంతే ఆయుర్విద్యా యశో బలమ్ (2 1

పెద్దలకు నమస్కరించి సేవించువానికి ఆయువు విద్య యశస బలము వృద్ధిపొందును (పెద్దలకు నమస్కరింపవలసిన పద్ధతి ఈ క్రి విధముగా నున్నది)

వ్యత్యస్త పాణినా కార్య ముపసంగ్రహణం గురో
సవ్యేనసవ్య స్ప్రష్టవ్యో దక్షిణేన చ దక్షిణః (2-

గురువులకు వందనము చేయుచున్నప్పుడు వారి కుడిపాదము తన కుడిచేతితోను ఎడమ పాదమును ఎడమచేతితోను స్పృశించు వందనము చేయవలయును (తన కుడిచేయి పైగాను ఎడమచే క్రిందిగాను ఉండునట్లు గా పాదములపద పడి పాదములను స్పృశి వలయును)

విద్యాగురువునకే గాక తనకంటె పెద్దలగు బంధువులకును విదా సులకును ఇతర మహాపురుషులకును ఇట్లు నమస్కరింప వలయును

నమస్కరించునపుడు తన గోత్ర ప్రవర నామధేయములను లయుననియు మనువే తెలుపుచున్నాడు

మేనమామ పినతండ్రి ఋత్విక్కు మున్నగు బంధువులు అట్లి రింపదగినవారు తనకన్న చిన్నవారైనచో వారికి సగౌరవముగా గవలయును నమస్కరింపరాదు నమస్కరింపదగిన వారిభార్యల మస్కారము చేయవచ్చును స్త్రీల వయస్సు లెక్కలోనికి రాదు భర్తల వయస్సే వారి వయస్సుగా పరిగణింపబడినది అన్న తనకంటె చిన్నదైనను నమస్కరింప దగినది అట్లే యితరుల ము యువతులకు నమస్కరించునపుడు పాదస్పర్శ చేయ రు

వివాదము కూడనివారు

ఎవరితోను వివాదపడరాదు కాని ముఖ్యముగా వివాదకారణ ములు ఈ క్రిందివారితో వివాదము పెట్టుకొనరాదు ఋత్విక్కు హితుడు, ఆచార్యుడు మేనమామ ఇంటికి వచ్చిన అతిథి బాలుడు డు రోగి వైద్యుడు జ్ఞాతి వియ్యంకుడు బంధువు, తలిదండ్రులు చెల్లెండ్రు అన్నదమ్ములు పుత్రుడు కుమార్తె భార్య సేవకుడు

ఋత్విక్పురోహి తాచార్యై ర్మాతులాతిథి సంశ్రితైః
బాల వృద్ధాతురై ర్వైద్యైః జ్ఞాతిసంబంధి బాంధవైః
మాతాపితృభ్యాం జామీభిర్భ్రాత్రా పుత్రేణ భార్యయా
దుహిత్రా దాసవర్గేణ వివాదం న సమాచరేత్

(4-179 180)

గురునిందను వినరాదు

తన గురువు నెవరయినను నిందించుచుండగా శిష్యుడా నిందను కూడదు. చెవులు మూసికొనవలయును లేదా మరియొక స్థలము వెళ్ళిపోవలయును ఆ నింద సహేతుకమైనను అహేతుకమైనను సరియే అనగా గురువుగారిలో నిజముగా ఉన్న దోషములను కూడ రైనను ఉద్ఘాటింపగా వినకూడదు

గురోర్యత్ర పరీవాదో నిందావాపి ప్రవర్తతే
కరౌ తత్రపిధాతవ్యౌ గంతవ్యం వా తతో౽న్యతః (2-200

సమాజములో ఇతరులవల్ల సత్త్వగుణముతోను సహనముతోను ర్ధబాలుభావముతోను వర్తింపవలయు ననుట కింతకంటెను పె ముదాహరణ ముండదు

గౌరవాపాదకములు

సాధారణముగా మానవునకు గౌరవము కలిగించునవి యైద ంందు ముఖ్యమైనది విద్య ఆ తరువాతిది కర్మాచరణము పిమ్మ కమముగా వయస్సు బంధువులు ధనము

విత్తం బంధు ర్వయః కర్మ విద్యాభవతి పంచమీ
ఏతాని మాన్యస్థానాని గరీయో యద్యదుత్తరమ్ (2 1

గొప్పకుటుంబ మన నేది ?

ధనము అధికారముగల కుటుంబములకు ఉన్నతకుటుంబము ల కోకములో వ్యవహార ముండగా మనువు ఉన్నతకుటుంబమునకు మరొ ధమైన నిర్వచన మిచ్చుచున్నాడు పారమార్థిక విజ్ఞానము మంౖ కుసానము గల్గి ధర్మమును పాటించు కుటుంబములే గొప్పవని మను చెప్పుచున్నాడు

మంత్రతస్తు సమృద్ధాని కులా న్యల్పధనా న్యపి
కులసంఖ్యాంచ గచ్ఛంతి కర్షంతి చ మహద్యశః (4.6

సాధారణముగా లౌకికదృష్టిలో గొప్పస్థితిని పొందిన కుటుంబమ లతో వివాహసంబంధము చేయుట తమ్ము ఉన్నతస్థితికి గొనిపోవున ప్రజలు తలంచుచుండగా మనువు పైని వర్ణించిన ఉన్నతకుటుంబ లతో సంబంధము చేయుటయే కులోత్కర్షసంపాదకమని చెప్పుచున్నా

ఉత్తమై రుత్తమై ర్నిత్యం సంబంధా నాచరే త్సదా
నినీషుః కుల ముత్కర్ష మధమానధమాం స్త్యజేత్ (4 24

రోగి వృద్ధాదులపట్ల ప్రత్యేకాదరము

మార్గమందు రోగి యెదురుగా వచ్చుచో వాతడు పూజ్యుడు కాని
ము అతనికి దారినిచ్చి తప్పుకొనవలయును స్త్రీకిని తొంబది
వత్సరముల వృద్ధునకును బరువు మోయుచున్న వానికికూడ సాదర
దారినీయ వలయును పెండ్లికుమారునకును స్నాతకునకును
నకును కూడ దారి నొసగవలయును

చక్రిణో దశమీస్థస్య రోగిణో భారిణః స్త్రియాః
స్నాతకస్య చ రాజ్ఞశ్చ పంథా దేయో వరస్య చ (2 138)

చాపల్యము కూడదు

తనకు సంబంధములేని ఇతరుల రహస్యములను వినగోరుట
నీతులను వ్యర్థముగా ప్రచరింపజేయుచుండుట అసందర్భముగా
చు వినరుచుండుట-ఇత్యాదులను వీడవలయును చిన్నని పదవడిక
రచుకొన వలయును ఇతరులకు అపకారము చేయు తలంపును
వరాదు

న పాణి పాద చపలో న నేత్ర చపలో ఒనృజుః
న స్యాద్వాక్ చపలశ్చైవ న పరద్రోహ కర్మధీః (4-177)

జీవనసాధనములు

మానవులు జీవించుటకు పదివిధములైన పద్ధతులను మనువు
గీకరించినాడు

విద్యాశిల్పం భృతిః సేవా గోరక్ష్యం విపణిః కృషిః
ధృతిర్ భైక్ష్యం కుసీదం చ దశజీవన హేతవః (10-116)

వైద్యాదివిద్యలద్వారా బ్రతుకవచ్చును శిల్పముచే జీవింప
ను జీతమునకు కుదరవచ్చును సేవచే బ్రతుకవచ్చును పశుపాల
ము వ్యవసాయము కూడ అవలంబింప దగినవి భిక్షమెత్తుకొన
ను వడ్డీవలన జీవింపవచ్చును సంతోషమువలన [illegible]
ఆదాయము తక్కువయినను సంతోషము అ [illegible] పూరించుకొన [illegible]

ఇది ఆపత్కాలములో మాత్రమే ఆశ్రయింపవలసిన జీవనమా(సాధారణ సమయములలో నవలంబింపవలసిన మార్గములు ఆ (ములకు వేర్వేరుగా నుండును

ధనాగమ మార్గములు

ఆస్తి కాని ధనము కాని వచ్చుటకు ఏడు మార్గముల నంగీకరించినాడు:

సప్తవిత్తాగమా ధర్మ్యాదాయో లాభః క్రయో జయః
ప్రయోగః కర్మయోగశ్చ సత్ప్రతిగ్రహ ఏవచ (10

1 వారసత్వముగా వచ్చిన బంధు ధనము 2 తన స్థలము గనులవలన గాని మిత్రులవలన గాని లభించిన ధనము 3. కొనుక్కొ వచ్చినది 4 శత్రురాజులను జయించి తీసికొన్నది 5. వడ్డీ 6. వా వ్యవసాయములు 7 న్యాయమైన దానము గ్రహించుట.

వడ్డీవ్యాపారము

బ్రాహ్మణ క్షత్రియులు వడ్డీవ్యాపారము చేయరాదు (పాపముచేత బాధపడుచున్నవారికి ఉపకారము చేయుటకై ధనము ఋణముగా నీయవలసివచ్చినప్పుడు తక్కువవడ్డీకి ఋణమీయవచ్చు

బ్రాహ్మణః క్షత్రియో వాపి వృద్ధిం నైవ ప్రయోజయేత్
కామంతు ఖలు ధర్మార్థం దద్యాత్ పాపీయసే ఒల్పికామ్
(10.11

వైశ్యుడు మాత్రమే ధారాళముగా వడ్డీవ్యాపారము చేయుట(అర్హుడు ఆతడైనను ఎక్కువ వడ్డీని తీసికొనరాదు రాజు నిర్ణయించి వడ్డీని మించి తీసికొనరాదు. రాజు వడ్డీ నిరయించుటలో ప్రపంచములోని యన్ని దేశముల మొత్తముమీద ధనమునకు ఆ దినములలో ఎట్టి విలువయున్నదో ఎంతవడ్డీ న్యాయమైనదో తెలిసికొని నిరయింపవలయును సముద్రయానము చేయుచు ఆయా దేశములను తిరుగుచు దేశకాలార్థ పరిస్థితుల నెరిగినవారివలన ఈ సంగతులను తెలిసికొనవలయును

సముద్రయాన కుశలా దేశకాలార్థదర్శినః
స్థాపయన్తి తు యాం వృద్ధిం సా తత్రాధిగమం ప్రతి (8-157)

అతిథిపూజ—అన్నదానము

ంప్రాప్తా యత్వ తిథయే ప్రదద్యా దాసనోదకే
న్నం చైవ యథాశక్తి సత్కృత్య విధిపూర్వకమ్ (3-99)

ంటికి వచ్చిన అతిథికి పాదప్రక్షాళనమునకు నీరిచ్చి యాసనము ర్చుండబెట్టి శాస్త్రోక్తముగా పూజించి భోజనము పెట్టవలెను

ృణాని భూమి రుదకం వాక్చతుర్థీ చ సూనృతా
తాన్యపి సతాం గేహే నోచ్ఛిద్యన్తే కదాచన (3-101)

త్పురుషుల యిండ్లలో అతిథులకు విశ్రాంతిస్థానము దొరకక ఉదకము శయ్య లభింపకపోవు తియ్యని పలుకులుకూడ చెవిని పడు.

పరాన్నభోజనము

కని యింటికి అతిథిగా వెళ్ళి భుజించుచుండుటయే హాయిగా నని తలచి యే గృహస్థుడైనను ఎల్లప్పుడును పరాన్నభోజనమునే నో అది మిక్కిలి నింద్యము అతడు అన్నదాత యింట పశువుగా మను

ఉపాసతే యే గృహస్థాః పరపాక మబుద్ధయః
తే న తే ప్రేత్య పశుతాం వ్రజం త్యన్నాది దాయినామ్

స్వజన పోషణము ముఖ్యము

శక్తః పరజనే దాతా స్వజనే దుఃఖజీవిని
మధ్వాపాతో విషాస్వాదః స ధర్మ ప్రతిరూపకః (11-9)

తన పితృ పుత్ర కళత్రాదులు దుఃస్థితిలోనుండగా వారికై ధనము వక ఇతరులకు దానము చేయుట పైకి ధర్మముగానే కన్పట్టినను

యథార్థముచేత అది అధర్మము అది పైకి తెలిసినది మంచిది। పను విషమువలె హాని చేయును ఆ దాత నరకమునకే (వ్యసనము దుఃఖములో నున్నచో వారికి సహాయపడవలె యుద్దేశమే కాని వ్యసనములకు భోగములను కూర్చుటకై యొల్ల అను కట్టిపెట్టవలయునని కాదు.)

బ్రాహ్మణుని జీవయాత్ర

అద్రోహేణైవ భూతానా మల్పద్రోహేణ వా పునః
యావృత్తిస్తాం సమాస్థాయ విప్రో జీవేదనాపది

ఎవ్వరికిని పీడను గల్గింపకుండ బ్రాహ్మణుడు ధనము సంవలయును భూస్వాములు తమ కక్కరలేనిదిగా పొలములో విడిచియున్న ధాన్యమును ఏరుకొనియు అయాచితముగా వచ్చిన తీసికొనియు జీవింపవచ్చును అది సాధ్యము కానిచో ఎవరివద్ద యాచించి తీసికొన్న దానితో జీవింపవలయును (యాచింపగా వాడు తన ధనమును వీడునపుడు మనస్సులో కొంచెము బాధ వింపవలసి వచ్చును కనుక ఇది రెండవపద్ధతిగా అంగీకరింపబ విద్య చెప్పి ధనము గ్రహించుటయు యజ్ఞములను చేయించి దక్షి తీసికొనుటయు కూడ బ్రాహ్మణున కంగీకరింపబడినవి)

యాత్రామాత్ర ప్రసిద్ధ్యర్థం స్వైః కర్మభి రగర్హితైః
అక్లేశేన శరీరస్య కుర్వీత ధనసంచయమ్ (

శరీర ధారణము కుటుంబ పోషణము నిత్యకర్మానుష్ఠా మున్ను గునని సాగిపోవుట కవసరమైనంతవరకే బ్రాహ్మణుడు ధన సంపాదింపవలయును భోగములకొరకు సంపాదింపరాదు లోక నింద్యములుకాని కర్మలచేతనే అతడు ధనమును సంపాదింపవలయు ధనార్జనము కొరకు ఇతరులను బాధపెట్టకూడదు అట్లే తన శరీరమ కూడ హెచ్చుగా బాధపెట్టరాదు

న లోకవృత్తం వర్తేత వృత్తి హేతో కథంచన
అజిహ్మా మశఠాం శుద్ధాం జీవే ద్బ్రాహ్మణ జీవికామ్ (4 11)

జీవికకొరకు బ్రాహ్మణుడు ఇచ్ఛకములాడి యొకరిని మెప్పించుట న్నగు పనులలోనికి దిగరాదు వక్రమార్గములను దంభమును పూన దు తనకులేని సద్గుణము లున్నట్లు ప్రకటింపరాదు స్వచ్ఛమైన హ్మణజీవితను ఆశ్రయింపవలయును

సంతోషం పరమాస్థాయ సుఖార్థీ సంయతో భవేత్
సంతోషమూలం హి సుఖం దుఃఖమూలం విపర్యయః (4 12)

కుటుంబ పోషణమునకును పంచమహాయజ్ఞాది నిత్యకర్మానుష్ఠాన మునకును అవసరమగు ధనముతో బ్రాహ్మణుడు సంతోషపడి నిగ్రహము ల్గియుండవలయును అట్లు సంతోషపడక అధికధనముకొరకు యత్నిం చో పాపములు చేయవలసివచ్చును దానివలన నరకప్రాప్తి కల్గును ంతోషమువలన స్వర్గాదిసుఖములు లభించును

విధాతా శాసితా వక్తా మైత్రో బ్రాహ్మణ ఉచ్యతే
తస్మై నా కుశలం బ్రూయా న్న శుష్కాంగిర మీరయేత్ (11-౩౫)

బ్రాహ్మణుడు ధర్మానుష్ఠానము చేసికొనుచు తన యధీనమునం న్న వారికి ధర్మము నుపదేశించుచు విజ్ఞానము నితరుల కందించుచు ర్వభూతములయందు మైత్రిని కలిగి యుండవలయును అట్టి బ్రాహ్మ ణునిగూర్చి కఠినోక్తులను పలుకరాదు అమంగళముల నుచ్ఛరింపరాదు

స్త్రీ గౌరవము

యత్ర నార్యస్తు పూజ్యన్తే రమన్తే తత్ర దేవతాః
యత్రైతాస్తు న పూజ్యన్తే సర్వాస్తత్రా ఫలాః క్రియాః

స్త్రీ లెక్కడ పూజింపబడుదురో దేవత లక్కడ క్రీడింతురు స్త్రీ లెక్కడ పూజింపబడరో అక్కడ ఎన్ని సత్కార్యములు జరిగినను అ వ్యర్థములు

పితృభి ర్భ్రాతృభి శ్చైతాః పతిభి ర్దేవరై స్తథా
పూజ్యా భూషయిత వ్యాశ్చ బహుకల్యాణ మీప్సుభిః

తల్లిదండ్రులచేతను సోదరులచేతను భర్తలచేతను చేతను స్త్రీలు పూజింపబడదగినవారు భూషణములచే అలంకరి వారు శుభమును గోరువారెల్లరును స్త్రీలను పూజించి భూ యును

జామయో యాని గేహాని శపంత్య ప్రతిపూజితాః
తాని కృత్యా హతానీవ వినశ్యంతి సమంతతః

అక్కచెల్లెండ్రు పూజింపబడదగినవారు వారు పూజింపబడ శపించిన గృహములు దయ్యములచేత కొట్టబడినవివలె నశించును

దాంపత్యధర్మము

అన్యోన్యస్యా ఒవ్యభిచారో భవే దా మరణాంతికః
ఏష ధర్మః సమాసేన జ్ఞేయః స్త్రీపుంసయో స్సదా (4

మరణపర్యంతము భార్యాభర్తలు వ్యభిచరించకూడదు సం ముగా చెప్పబడియున్నచో నిదియే స్త్రీపురుషుల యుత్కృష్టధర

సంతుష్టో భార్యయా భర్తా భర్త్రా భార్యా తథైవచ
యస్మిన్నేవ కులే నిత్యం కల్యాణం తత్ర వై ధ్రువమ్ (5

ఏ యింటి భార్య భర్తతోను భర్త భార్యతోను సంతు ష్టుందురో ఆ యింట నిత్యము శుభము కల్గుచుండుట నిశ్చయము

సర్వవర్ణ సామాన్యధర్మములు

అహింసా సత్య మస్తేయం శౌచ మింద్రియనిగ్రహః
ఏతం సామాసికం ధర్మం చాతుర్వర్ణ్యే ఽబ్రవీన్ మనుః

అహింస, సత్యము పరద్రవ్యము నపహరింపకుండుట పరిశు యింద్రియ నిగ్రహము – ఇవి నాలుగువర్ణముల వారికిని సంగ్రహము మనువుచే చెప్పబడిన ధర్మములు

దురభ్యాసములు

దశకామసముత్థాని తథాష్టౌ క్రోధజాని చ
వ్యసనాని దురంతాని ప్రయత్నేన వివర్జయేత్ (7-45)

మృగయాక్షో దివా స్వప్నః పరివాదః స్త్రియో మదః
తౌర్యత్రికం వృథాట్యా చ కామజో దశకో గణః (7-47)

పైశున్యం సాహసం ద్రోహ ఈర్ష్యాసూయార్థదూషణమ్
వాగ్దండజం చ పారుష్యం క్రోధజోఽపి గణోష్టకః (7-48)

కామమువలన పుట్టిన దురభ్యాసములు పది క్రోధమువలన పుట్టిన భ్యాసము లు ఎనిమిది కామమువలన పుట్టిన పది దురభ్యాసము వి యన వేట జూదము పగటినిద్ర పరదోషకథనము పరస్త్రీ సంప ము, మద్యపానము నృత్యగీతవాద్య వ్యసనము వ్యర్థముగా ంగుట

క్రోధమువలన కలుగు ఎనిమిది దోషము లివ్వియన:

ఇతరులమీద లేనిపోని నేరములు చెప్పుట సాహసము (తప్పుచే ం దండించుట) కపటముగా అపకారము చేయుట ఇతరుల గుణము ు సహింపలేకపోవుట ఇతరుల గుణములయందు దోషములను చూపుట ము నపహరించుట (ఇతరుల కీయవలసిన దాని నీయకుండుటకూడ) దూషణము పరులను హింసించుట

ఈ పదునెనిమిది వ్యసనములు ఎవ్వరికిని తగవు. ప్రజాపాలకుడుగా న్న రాజునకు బొత్తిగా తగవు.

వ్యసనస్య చ మృత్యోశ్చ వ్యసనం కష్ట ముచ్యతే
వ్యసన్యధోఽధో వ్రజతి స్వర్యాత్యవ్యసనీ మృతః (7-53)

వ్యసనము మృత్యువు అనెడి రెండింటిలో వ్యసనమే పెద్దది సనములు కలవాడు క్రమముగా క్రిందికి పోవును దురభ్యాసములు వాడు మరణానంతరము స్వర్గాదిలోకముల కేగును

ద్యూతం సమాహ్వయం చైవ రాజా రాష్ట్రా న్నివారయేత్
రాజ్యాంతకరణా వేతా ద్వౌ దోషౌ పృథివీక్షితామ్

ప్రాణములేని పాచికలు మున్నగువానితో నాడబడునది జ కోళ్లు పొట్టేళ్లు మున్నగు ప్రాణులతోకూడిన పందెములకు సమ మని పేరు రాజు జూదమును సమాహ్వయమును తన రాజ లేకుండ చేయవలెను

రాజు

యస్య స్తేనః పురే నాస్తి నాన్యస్త్రీగో న దుష్టవాక్
న సాహసిక దండఘ్నౌ స రాజా శక్రలోకభాక్ (

ఏ రాజుయొక్క పట్టణమందు దొంగ లేడో పరస్త్రీగామి పెద్దవాక్కులను పలుకువాడు లేడో పెద్దపనులకు సాహసించువాడ ఇతరులను హింసించువాడు లేడో ఆ రాజు ఇంద్రలోకమున కేగు

అదండ్యాన్ దండయన్ రాజా దండ్యాంశ్చాప్యదండయన్
అయశో మహదాప్నోతి నరకం చైవ గచ్ఛతి (

రాజు దండింపవలసిన వారిని దండింపకపోయినను ద కూడని వారిని దండించినను అపకీర్తిని నరకమును పొందును నకు పక్షపాత ముండరాదు కపి యుండరాదు)

నహి దండా దృతే శక్యః కర్తుం పాప వినిగ్రహః
స్తేనానాం పాపబుద్ధీనాం నిభృతం చరతాం క్షితౌ (

దొంగలయొక్కయు లోకములో స్వేచ్ఛగా సంచరించు పాపులయొక్కయు దండనము రాజునకు కర్తవ్యము దండిం చోరాది పాపులను నిగ్రహించుట శక్యము కాదు

త్రైవిద్యేభ్య స్త్రయీం విద్యాం దండనీతిం చ శాశ్వతీమ్
ఆన్వీక్షకీం చాత్మవిద్యాం వార్తారంభాంశ్చ లోకతః

రాజు పండితులనుండి వేదములు పరంపరాగతమైన రాజనీతిని ర్మశాస్త్రమును వేదాంతశాస్త్రమును వాణిజ్య వ్యవసాయాది శాస్త్రములు అభ్యసించవలెను

ఇంద్రియాణాం జయే యోగం సమాతిష్ఠేద్దివానిశమ్
జితేంద్రియో హి శక్నోతి వశే స్థాపయితుం ప్రజాః (7 44)

రాజు రేయింబవలు ఇంద్రియ జయమును అభ్యసించవలెను ఇంద్రియజయము కలవాడు ప్రజలను వశమం దుంచుకొనుటకు సమర్థగుడు

రాజు తన రాష్ట్రములో నున్న శ్రోత్రియుని (వేదశాస్త్రాధ్యయనము చేసిన అనుష్ఠానపరుని) ఆదరముతో చూడవలెను అతని విద్యను వర్తనను తెలిసికొని యాతనికి ధర్మసమ్మతమైన జీవితమును కల్పించవలెను తండ్రి కుమారుని రక్షించునట్లాతనిని చోరాదులనుండి రక్షించవలెను

ఈ రీతిగా శ్రోత్రియుడు రాజుచే రక్షింపబడినవాడై యే ధర్మము నిత్యము చేయుచున్నాడో దానిచేత రాజుయొక్క ఆయుష్యును రాజ్యము వృద్ధిపొందును

శ్రుతవృత్తే విదిత్వాస్య వృత్తిం ధర్మ్యాం ప్రకల్పయేత్
సంరక్షేత్సర్వతశ్చైనం పితాపుత్రమివౌరసమ్ (7 13

సంరక్ష్యమాణో రాజ్ఞాయం కురుతే ధర్మమన్వహమ్
తేనాయుర్వర్ధతే రాజ్ఞో ద్రవిణం రాష్ట్రమేవచ (7 13

రాజునకు రాగద్వేషము లుండకూడదనియు దయాదాక్షిణ్యము లుండవలెననియు గుర్తించవలెను

సర్వేషాం తు విదిత్వైషాం సమాసేన చికీర్షితమ్
స్థాపయేత్తత్ర తద్వంశ్యం కుర్యాచ్చ సమయక్రియామ్

జిత్వా సంపూజయేద్దేవాన్ బ్రాహ్మణాంశ్చైవ ధార్మికాన్
ప్రదద్యాత్ పరిహారాంశ్చ ఖ్యాపయేదభయాని చ (7 2

రాజు తాను జయించిన రాష్ట్రములో మంత్రులు ముఖ్యగు అభిప్రాయములను బాగుగా తెలిసికొని ఆ జయింపబడిన రాజుయొ వంశస్థుని రాజ్యమునకు పట్టాభిషిక్తుని చేయవలెను

తాను జయించిన రాజ్యములో నున్న ముఖ్యాలయముల దేవతలను ధార్మికులైన బ్రాహ్మణులను పూజించి యుద్ధములో కలి నష్టములకు గాను ఆ దేశస్థులకు నష్టపరిహారము నొసగి అదివరకు భక్తిచేత ఎవరు యుద్ధము చేసినారో వారికి అభయము నొసగవలె (తనతో యుద్ధము చేసినవారిని దండింపకూడదు)

రా జెన్నడును కపటముగా వ్యవహరింప కూడదు శత్రువు తనపట్ల ప్రయోగించు మాయను మాత్రము రహస్యముగా తె కొనుచు దానికి ప్రతీకారము చేసికొనుచుండవలెను

అమాయయైవ వర్తేత న కథంచన మాయయా
బుద్ధ్యేతారి ప్రయుక్తాం చ మాయాం నిత్యం స్వసంవృతః

రాజు యుద్ధమునకు సిద్ధముగాలేని శత్రువు నెన్నడును కొట్టరా యుద్ధాభిముఖుడై న వానినికూడ కపటాయుధములచే కొట్టరాదు

న కూటైరాయుధైర్హన్యా ద్యుధ్యమానో రణే రిపూన్
కర్ణిభిర్నాపి దిగ్ధై ర్నాగ్నిజ్వలిత తేజసైః (7 ।

రాజు యుద్ధమందు శత్రువును కపటాయుధముల చేతను (పై కొయ్యముక్కలవలె కనపడి లోపల వాడియైన శస్త్రములుగల ఆయు ధముల చేతను) కరికారములతో గూడిన (కొండగోగుతో గూడిన) బా ణములచేతను మంటలను రేపు బాణములచేతను విషముతో కూడుకొన బాణములచేతను కొట్టకూడదు

బలవంతుడు బలహీనునివద్ద బలాత్కారముగా నేదైన తీసికొన్న దానిని రాజు చెల్లనీయకూడదు బలవంతుడు బలహీనుని నాక్రమిం కొని సస్యము ననుభవించినను ఆ యనుభవింపబడిన పంటను భూమి కూడ రాజు ఆ బలహీనున కిప్పింపవలయును బలవంతముగా వ్రాయి చుకొన్న అన్యాయములయిన ఋణపత్రాదులను రాజు చెల్లనీయకూడద

బలాద్దత్తం బలాద్భుక్తం బలాద్యచ్చాపి లేఖితమ్
సర్వాన్ బలకృతా నర్థానకృతాన్ మను రబ్రవీత్ (7 168)

ఈ రీతిగా రాజు దుర్బలులకు బలముగా నుండవలయును

రాజు ప్రజల కామితవస్తువులను వర్షించుచు ఇంద్రసముడు కావల
ను సూర్యకిరణము ఉదకమును లాగుకొనునట్లు నెమ్మదిగా పన్ను
ం తీసికొని సూర్యసాదృశ్యము బొందవలయును రాజ్య మంతటను
శక్తిచే వ్యాపించి వాయువ్రతుడు కావలయును అప్రియులు
యులు నను భేదములేకుండ నెల్లరిని సమానముగా నియమించుచు
మవ్రతము నాచరించవలయును పాపులను పాశముచే బంధించి
ణతుల్యుడు కావలయును ఎల్లరను ఆహ్లాదపరచుచు చంద్రనిభుడు
లయును దుష్టసామంతులను తపింపచేయుచు ఆగ్నేయవ్రతుడు
లయును ఎల్లరను సమానముగా ధరించుచు పృథివీసంకాశుడు
లయును

ఇంద్ర స్యార్కస్య వాయోశ్చ యమస్య వరుణస్యచ
చంద్ర స్యాగ్నేః పృథివ్యాశ్చ తేజోవృత్తం నృపశ్చరేత్
(9-303 నుండి 311)

ధనము సంపాదించుకొనజాలని స్థితిలో నున్నవారికిని ధర్మకార్య
ములకు ధనము నపేక్షించు వారికిని బాధలోనున్న వారికిని ధనరూప
ప సహాయము చేయుట సమాజముయొక్క ధర్మము

సాంతానికం యక్ష్యమాణ మధ్వగం సర్వవేదసమ్
గుర్వర్థం పితృమాత్రర్థం స్వాధ్యాయా ర్థ్యుపతాపినః
న వై తాన్ స్నాతకాన్ విద్యాద్బ్రాహ్మణాన్ ధర్మభిక్షుకాన్
నిస్వేభ్యో దేయమేతేభ్యో దానం విద్యావిశేషతః (11 12)

వివాహమాడ గోరువాడు యజ్ఞము చేయగోరువాడు మార్గస్థుడు
స్వధనము దక్షిణగా యజ్ఞములో నిచ్చివేసినవాడు గురువుగారికి దక్షిణ
నగగోరువాడు తల్లి దండ్రులను పోషింపవలసినవాడు బ్రహ్మచర్య

మములోనుండి వస్త్రాద్యైశ్వర్యక వస్తువులను కోరువాడు రోగి ధన
ముక్తైన యీ తొమ్మండుగురు దానము పొందుటకు ముఖ్యముగా
సలు. వీరిలోని విద్యావిశేషమునుబట్టి దానాధిక్య ముండదగును

మనువు దానము చేయుట సనేక స్థలములలో ప్రశంసించి యున్నాడు. ఎట్టివారు దానము పొందుట కర్హులోకూడ చెప్పినాడు సులవల్లను అనాథులవల్లను పక్షపాతము ఎల్లయెడలను కనపట్టును

గర్భిణీ తు ద్విమాసాది స్తథా ప్రవ్రజితో మునిః
బ్రాహ్మణాలింగిన శ్చైవ న దాప్యాస్తారికం తరే (8.407)

నదుల రేవులను దాటునపుడు ఈయవలసిన డబ్బునకు తారికమని
స ఈ తారికమును తీసికొనకుండగనే నావికుడు గర్భిణీస్త్రీని రేవు దింపవలయును (రెండు మాసముల గర్భవతియైన స్త్రీ తారికము నీయనక్కరలేదు) బ్రహ్మచారులు వానప్రస్థులు సన్యాసులు బ్రాహ్మణు కూడ తారికము నీయనక్కరలేదు

అట్టి సందర్భము లన్నింటిలోను కనపట్టు భావములు రెండు 1 ధనార్జనమున కవకాశములేని వారిపట్ల ఉదారదృష్టిని వహింపవలయును 2 ఆర్తిలో నున్నవారికి సహాయము చేయుట పరమ కర్తవ్యము

అర్థికాది కారణములచేత తమయింట వంటచేసికొని భుజింపజాలని రికి యథాశక్తిగా గృహస్థుడు అన్నము పెట్టవలయునని మనువు వ్రాచున్నాడు

శక్తితో పచమానేభ్యో దాతవ్యం గృహమేధినా (4 32)

ధనసేకరణమునకు అందరికంటె ఎక్కువ అవకాశములుగల వైశ్యుని కృత్యమును నిర్దేశించుచు మను విట్లు చెప్పుచున్నాడు

ధర్మేణ ద్రవ్యవృద్ధౌ వాతిష్ఠేద్యత్న ముత్తమమ్
దద్యాచ్చ సర్వభూతానా మన్న మేవ ప్రయత్నతః (9 333)

వైశ్యుడు ధర్మబద్ధమైన పద్ధతిలో ధనమును వృద్ధిచేసి కొనుచుండ ముమ ఎల్లరకును అన్నదానము చేయుటకు యత్నించుచుండ మును ధనము నిచ్చుటకంటె ఆహారము నిడుట మంచిదని ంగవలయును

ఆ యా వర్ణముల వారికి విధింపబడిన వృత్తులు చివరకు సార్వ క్షేమకరము లనునది చాలదు సద్యఃకాలములో ప్రతి మానవుడును ్యఅనికదృష్టితో వ్యవహరించుచుండవలయునని యాదేశము వైశ్య విశేషముగా విధింపబడిన యీ యన్నదానము సర్వవర గృహస్థు కూడ విధింపబడినది

సమాజక్షేమమునకు వ్యతిరేకముగా దుష్టచర్యలు గావించువారిని ుపు ఆతతాయి శబ్దముచే వ్యవహరించి అట్టి ఆతతాయి బ్రాహ్మణు ను డైనను కూడ సంహరింపదగినవాడే యని చెప్పుచున్నాడు ౩౦) రాజోద్యోగములోనుండి కార్యార్థులైన ప్రజలనుండి లంచము ం తీసికొను వారిని సమాజద్రోహులనుగా మనువు గణించినాడు ుయు ప్రజలను భయపెట్టి ధనమును లాగుకొనువారు జూదరులు సగాండ్రు ధనప్రాప్తి సంతానప్రాప్తి మున్నగువానిని గురించి జలకు భవిష్యత్తును చెప్పువారు పైకి కల్యాణవేషములను వేసికొని వములను కప్పుకొనువారు రేఖాసాముద్రికమును చూచి చెప్పువారు శిక్షలోను వైద్యములోను తీవితమును గడుపుచు ఆ విద్యలో ప్రావీ ము లేనివారు ఆరితేరిన వేశ్యలు-వీరివలన ప్రజలు నషటోకుండునట్లు చుట రాజవిధి యని మనువు నుడువుచున్నాడు

ఉత్కోచకాశ్చౌపధికా వంచకాః కితవా స్తథా
మంగళా దేశవృత్తాశ్చ భద్రాశ్చే క్షణికైః సహ (౯-౨౫౮)

శ్రద్ధయేష్టం చ పూర్తం చ నిత్యం కుర్యా దతంద్రిత
శ్రద్ధాకృతే హ్యక్షయేతే భవత స్వాగతై ర్ధనైః (౪-౨౨౬)

నిత్యము ఇష్టాపూర్తములను శ్రద్ధతో నాచరింప వలయును ్యయార్జితమైన ధనముతో శ్రద్ధగా చేయబడిన ఇష్టాపూర్తములు మోక్ష లము నొసగును

దేవతలకు తృప్తిని గల్గించు కర్మలకు ఇష్టము అనియు స
మాజమునకు శుభమును గల్గించు కార్యములకు పూర్తము అని
పేర్లు వేదములలోనే కన్పట్టుచున్నవి ఈ పరిభాష మనువులోను కన
చున్నది ప్రజాసామాన్యముకొరకు తోటలను వేయించుట వాపీ
తటాకాదులను త్రవ్వించుట మున్నగు పూర్తకర్మలను ఐహికము
గాను విధించుటవలనని మనువు సమాజసేవ కెటిస్థానము నిచ్చెనో
తెలియగలదు

దానధర్మం నిషేవేత నిత్యమైష్టిక పౌర్తికమ్ (4-



ఫల కర్మకలాపముతో కూడుకొన్న అనుష్ఠేయాంశములకు ఆచార ప్రకరణమున వాడబడుచున్నది ఆచారము విధిరూపముగా నిషేధరూపముగానైనను ఉండవచ్చును

ఆచారప్రాముఖ్య మెట్టిదన:—

ఆచారాద్విచ్యుతో విప్రో న వేదఫల మశ్నుతే
ఆచారేణ తు సంయుక్తః సంపూర్ణఫల భాగ్భవేత్ (1 109)

ఆచారమునుండి జారిపోయిన బ్రాహ్మణుడు వేదాధ్యయనము దాని ఫలమును సరిగా పొందజాలడు ఆచారముతో కూడిన పూర్ణఫలమును పొందును

అనభ్యాసేన వేదానా మాచారస్య చ వర్జనాత్
ఆలస్యా దన్నదోషాచ్చ మృత్యుర్విప్రాన్ జిఘాంసతి (5 4)

సాధారణముగా మృత్యువు బ్రాహ్మణులను పట్టుకొనుటకు సాహసిం కాని వేదాధ్యయనము మానివేయుట వలనను కర్తవ్యమువల్ల తరము వలనను ఆచారములను వీడుటవలనను ఆహారదోషము ను వారిని మృత్యువు మ్రింగగోరుచున్నది

అట్టి ఆచారము లేనిచో వేదాభ్యాసము బ్రాహ్మణత్వము కూడ ప్పను కోల్పోవుననుటనుబట్టి ఆచారము బ్రాహ్మణులకు మాత్రమే తనని తలంపరాదు అన్ని వర్ణములవారును ఆచారములను ంపవలసినది ప్రత్యేకముగా ఆ యా వర్ణములను నిషేధింపబడిన ములు తప్ప మిగిలినవి బ్రాహ్మణుల నుద్దేశించి చెప్పబడినను కూడ లాచరింపదగినవే యని మనువు చెప్పియున్నాడు

ధర్మేప్సవస్తు ధర్మజ్ఞాః సతాం వృత్తమనుష్ఠితాః
మంత్రవర్జ్యం న దుష్యన్తి ప్రశంసాం ప్రాప్నువన్తి చ (10 127)

ఏ శూద్రులు ధర్మమును తెలిసికొన్నవారై తమకు ప్రత్యేకమ నిషేధింపబడనటియు బ్రాహ్మణ క్షత్రియ వైశ్యులకు విధింపబడినట్టి కర్మల నాచరింప గోరుదురో అట్టివారు దోషమును పొందరు స్తుతింపబడుదురు ఎట్లన శూద్రులుకూడ నమస్కారమంత్ర సహిత గాను ఇతర మంత్రరహితముగాను పంచమహాయజ్ఞములను ఆచ వలయును అట్లే ఇతర ధర్మములను గురించి తెలియవలెను

యదా యదా హి సద్వృత్త మాతిష్ఠ త్యనసూయకః
తథా తథే మంచాముంచ లోకం ప్రాప్నోత్యనిందితః (10 ।

శూద్రుడు ఇతరులను నిందింపనివాడై ద్విజుల మంచి యా ముల ననుషించవచ్చును అట్లనుష్ఠించుచో నాతడు నిందార్హుడు కా పైగా ఇహపర సౌఖ్యములను పొందగల్గును

సామాన్యముగా గృహస్థులు పాటింపవలసిన కొన్ని ఆచారములు

క్లప్త కేశనఖశ్మశ్రు ర్దాంత శుక్లాంబర శ్శుచిః
స్వాధ్యాయే చైవ యుక్తః స్యాన్నిత్యమాత్మ హితేషు చ

గృహస్థుడు తెల్లనివస్త్రములను ధరింపవలయును పరిశు ముగా నుండవలయును అప్పుడప్పుడు వ్రతాదుల కవసరమయిన దానములు స్నానములు మున్నగువానిని తటుకొనగల శారీరక మాన శక్తిని గల్గియుండవలయును కారణములేకుండా గోళ్ళను గడ్డము మీసమును పెరగనీయకూడదు వేదాభ్యాసమును వీడరాదు ఆధ్యాత్మి చింత గల్గియుండవలయును

నేక్షేతో ద్యంతమాదిత్యం నాస్తం యంతం కదాచన
నోపసృష్టం న వారిస్థం న మధ్యం నభసో గతమ్ (4

ఉదయించుచున్న సూర్యుని అస్తమించుచున్న సూర్యు చూడకూడదు గ్రహణము పట్టినప్పుడు కూడ సూర్యుని చూడకూడ మధ్యాహ్నసమయమున నెత్తిపై నున్నపుడు కూడ చూడరాదు. నీటి ప్రతిబింబించిన సూర్యుని చూడరాదు.

లంఘయే ద్వత్సతంత్రీం న ప్రధావేచ్చ వర్షతి
నచోదకే నిరీక్షేత స్వంరూప మితిధారణా (4 38)

గాడను కట్టిన త్రాటిని దాటరాదు వర్షములో పరుగెత్తరాదు. నీ ప్రతిబింబమును చూచుకొనరాదు

జసాభిప్లుతాం నారీం నరస్య హ్యుపగచ్ఛతః
ప్రజ్ఞా తేజోబలం చక్షు రాయుశ్చైవ ప్రహీయతే (4-41)

పగచ్ఛే త్ప్రమత్తోపి స్త్రియ మార్తవదర్శనే
మానశయనే చైవ న శయీతతయా సహ (4 40)

హిషద్యైన స్త్రీని పొందకూడదు పొందువానికి ప్రజ్ఞ నశించును బలము చూపు ఆయువుకూడ నశించును

నాశ్నీయా ద్భార్యయాసార్ధం నైనామీక్షేత చాశ్నతీమ్
క్షువతీం జృంభమాణాం వా న చాసీనాం యథాసుఖమ్ (4-43)

భార్యతో కలిసి భోజనము చేయరాదు భార్య భోజనము చేయు పు డామెను చూడకూడదు ఆవులించునపుడు తుమ్మునపుడు గా విశ్రాంతికై కూర్చున్నపుడుకూడ ఆమెను చూడరాదు

నాన్నమద్యాదేకవాసా న నగ్నః స్నానమాచరేత్
న మూత్రం పథికుర్వీత న భస్మని న గోవ్రజే (4 45)

పైబట్ట లేకుండ భోజనము చేయరాదు వస్త్రవిహీనుడై స్నానము రాదు (నిద్రపోరాదని కూడ స్థలాంతరమున కలదు) నలుగురు దారిలో భస్మములో గోశాలలో మూత్రపురీషములు విడువ

న ఫాలకృష్టే న జలే న చిత్యాం నచ పర్వతే
న జీర్ణదేవాయతనే న వల్మీకే కదాచన

న స సత్వేషు గర్తేషు న గచ్ఛన్నపి చ స్థితః
న నదీతీర మాసాద్య న చ పర్వతమస్తకే

వాయ్వగ్ని విప్రమాదిత్యమపః పశ్యం స్తథైవగాః
న కదాచన కుర్వీత విణ్మూత్రస్య విసర్జనమ్

తిరస్కృత్యోచ్చరేత్కాష్ఠం లోష్టపత్రతృణాదినా
నియమ్య ప్రయతో వాచం సంవీతాంగోవగుంఠిత

మూత్రోచ్చార సముత్సర్గం దివా కుర్యా దుదఙ్ముఖః
దక్షిణాభిముఖో రాత్రౌ సంధ్యయోశ్చ యథాదివా

ప్రత్యగ్నిం ప్రతిసూర్యం చ ప్రతిసోమోదక ద్విజాన్
ప్రతిగాం ప్రతివాతం చ ప్రజ్ఞా నశ్యతి మేహతః

(4-48 నుండి 52 వరకు

కొలములలోను నీటిలోను అగ్నిహోత్రము కొరకు కేర్పరచిన చి ను పర్వతశిఖరాగ్రమునను జీర్ణదేవాలయములోను పుట్టలోను దుగు పుట్టకలు నెరదలలోను బొరియలలోను నదీతీరమందున మూత్రపురీషోత్సర్గము చేయరాదు నడచుచుగాని నిలబడికాని కూ యరాదు

అగ్నిని బ్రాహ్మణుని వాయువుచే కదలు చెట్లను సూర్యు టిని గోవులను చూచుచు మూత్రపురీషోత్సర్జనము చేయరాదు.

మూత్రపురీషోత్సర్జన సమయమున మాట్లాడరాదు శరీరము రస్సును వస్త్రముచే కప్పుకొనవలయును ఎంగిలితో నుండరాద ఎండుకట్టెలతో కాని ఎండుగడ్డితో కాని మట్టిపెల్లతో కాని ఆ ప్రదేశము కప్పవలయును

పగటిపూట మలమూత్రములను ఉత్తరాభిముఖుడై విడువవ యును రాత్రి దక్షిణాభిముఖుడుగా నుండవలయును సంధ్యలయం పగటియందువలెనే ఉత్తరాభిముఖముగా నుండవలయును (సంధ్యా సమయములలో మూత్రపురీషోత్సర్జనము చేయకూడదను నిషేధము ఈ శ్లోకము తుడిచిపెటదు నిషేధమున్నను ఒకవేళ తప్పనిసరిగ చేయ వలసివచ్చునటో ఉత్తరాభిముఖుడుగా చేయవలయునని భావము)

అగ్నికిని సూర్యునకును చంద్రునకును నీటికిని బ్రాహ్మణు ం గోవునకును గాలికిని ఎదురుగా ఉత్సర్గము చేయువానికి నశించిపోవును కావున అట్లు చేయరాదు

మృదంగాం దైవతం విప్రం ఘృతం మధు చతుష్పథమ్
ప్రదక్షిణాని కుర్వీత ప్రజ్ఞాతాంశ్చ వనస్పతీన్ (4-39)

ప్రయాణము చేయుచున్న సమయములో దేవతావిగ్రహము త్రవ్వి కుప్పచేయబడిన మన్ను బ్రాహ్మణుడు నేయి తేనె చతు ము సుప్రఖ్యాతవృక్షము కనబడుచో ప్రదక్షిణము చేయవలయును

నాగ్నిం ముఖేనోపధమే న్నగ్నాం నేక్షేత చ స్త్రియమ్
నామేధ్యం ప్రక్షిపేదగ్నౌ న చ పాదౌ ప్రతాపయేత్ (4-53)

నిప్పును నోటితో ఊదకూడదు వస్త్రరహితయైన స్త్రీని చూడ దు అమేధ్యమును అగ్నిలో వేయరాదు కాళ్ళను నిప్పుతో కాచ రాదు

అధ స్తాన్నోపదధ్యాచ్చ న చైన మభిలంఘయేత్
న చైనం పాదతః కుర్యాన్న ప్రాణాబాధ మాచరేత్ (4-54)

మంచంక్రింద నిప్పుకుంపటి నుంచరాదు నిప్పును దాటకూడదు. కాని కాళ్ళదిక్కున నిప్పు నుంచుకొనరాదు ప్రాణములకు బాధ పనిని చేయరాదు

నాశ్నీయా త్సంధివేలాయాం న గచ్ఛేన్నాపి సంవిశేత్
న చైవ ప్రలిఖేద్భూమిం నాత్మనోప హరేత్స్రజమ్

సాయంప్రాతస్సంధ్యా సమయములలో ఆహారము తీసికొనరాదు డికి వెళ్ళకూడదు ఊరక గీతలు గీయరాదు తన మెడలోని పూల ను తానే తీసివేయకూడదు (ఎవరిచేత నైనను తీయించుకొనవల ను)

నైకః సుప్యాచ్ఛూన్యగేహే శ్రేయాంసం న ప్రబోధయేత్
నోదక్యయాఽభిభాషేత యజ్ఞం గచ్ఛేన్న చావృత (4 57)

పాడుపడిన యింటిలో ఒక్కడును నిద్రింపరాదు. తనకంటె గొ వారిని నిద్రమండి సాధారణముగ లేపరాదు. ఒహినస్త్రీతో మాట్లాడరా యజ్ఞమునకు ఋత్విక్కుగా నుండవలసినదని ఆహ్వానింపబడకుండ అ జ్యాతతో వెళ్ళరాదు (యజ్ఞమును దర్శించుటకు పిలుపు అక్కర లేద

న వారయేద్గాంధయన్త్రీం న చా చక్షీత కస్యచిత్
న దివీంద్రాయుధం దృష్ట్వా కస్య చిదర్శయేద్బుధ

ఆవుదూడ పాలు కుడుచుచుండగా అడ్డకూడదు. ఎవరికిని చెప దదు. ఆకాశమున ఇంద్రధనుస్సును చూచి యింకొకరికి చూపకూడ

న భుంజీతోద్ధృతస్నేహం నాతిసౌహిత్య మాచరేత్
నాతిప్రగే నాతిసాయం న సాయం ప్రాతరాశితః

తెలకపిండి తినకూడదు. ఆహారమును ఎక్కువగా తినకూడ((జఠరములో సగము మాత్రమే ఆహారమును నింపవలయును. నా వంతును నీటితో నింపవలయును. మిగిలిన నాల్గవభాగమును వా సంచారమునకు విడిచిపెట్టవలయునని విష్ణుపురాణము చెప్పుచున్న(సూర్యోదయ సూర్యాస్తమయములయందు భోజనము చేయరా(ఉదయము ఎక్కువగా తిన్నచో సాయంకాల భోజనము మానవలయు(

న కుర్వీత వృథాచేష్టాం న వార్యంజలినా పిబేత్
నోత్సంగే భక్షయే ద్భక్ష్యాన్న జాతుస్యాత్కుతూహలీ (4 6

వ్యర్థమైనపనులు చేయరాదు (ఆనగా తాను చేయుపని ధర్మ వకో ధర్మవిరుద్ధములు కాని అర్థకామములతో ఉపయోగించునదిగా ను(వలయును) అంజలితో నీరు త్రాగరాదు. ఏ వస్తువును ఒడిలో పె కొని తినరాదు. తన కక్కరలేని విషయములను తెలిసికొనవలయున కుతూహల ముండకూడదు

ఉపానహౌచ వాసశ్చ ధృతమన్యైర్న ధారయేత్
ఉపవీత మలంకారం స్రజం కరక మేవచ (4-6

ఇతరులు ధరించి విడిచిన పాదరక్షలను వస్త్రమును యజ్ఞోపవీ తమును అలంకారమును పుష్పమాలను కమండలమును ధరింపరాదు.

వినీతైస్తు వ్రజేన్నిత్య మాశుగైర్లక్షణాన్వితైః
వర్ణరూపోప సంపన్నైః ప్రతోదేనా తుదన్ భృశమ్ (4-68)

బండిమీద వెళ్ళవలసినచో చెప్పినట్లు వినునట్టియు వేగముగా
నట్టియు శుభలక్షణములు గల్గినట్టియు చక్కని రంగు రూపము
యు ఎద్దులను పూన్చిన బండిమీద వెళ్లవలయును ఎదులను
డించకూడదు

బాలాతపః ప్రేతధూమో వర్జ్యం భిన్నం తథాసనమ్
నచ్ఛింద్యాన్నఖలోమాని దన్తైర్నోత్పాటయే న్నఖాన్

లేత ఎండ శవధూమము విరిగిపోయిన ఆసనము ఇవి తగవు
నవట్టిన వస్వాడు తలవెంట్రుకలను గోళ్లను త్రుంపి వేయుచుండ
దంతములతో గోళ్లను కొఱకరాదు

లోష్టమర్దీ తృణచ్ఛేదీ నఖఖాదీ చ యో నరః
స వినాశం వ్రజత్యాశు సూచకో ఽశుచిరేవ చ (4-71)

ఊరక మట్టిని మర్దించువాడు గడ్డిపరకలను త్రుంచువాడు చేతి
రు తినువాడు ఎదుటివానిలో ఉన్నదోషములను కాని లేనిదోషము
కాని వెల్లడించుచుండువాడు శుభ్రత లేనివాడు వీరు శీఘ్రముగా
ము పొందుదురు

అద్వారేణ చనాతీయా ద్గ్రామం వా వేశ్మ వా వృతమ్
రాత్రౌ చ వృక్షమూలాని దూరతః పరివర్జయేత్ (4-73)

ప్రాకారము గల్గిన గ్రామమును గాని ఇంటిని కాని ద్వారముగుండ
శింపవలయునే కాని ప్రాకారము దాటి ప్రవేశింపకూడదు రాత్రు
ు చెట్లక్రింద నుండరాదు దూరముగా నుండవలయును

అధితిష్ఠేన్న కేశాంస్తు న భస్మాస్థి కపాలికాః
న కార్పాసాస్థి న తుషాన్ దీర్ఘమాయుర్జిజీవిషుః (4-78)

దీర్ఘకాలము బ్రదుకగోరువాడు కేశములను భస్మమును ఎ: లను కుండపెంకులను దూదిని ధాన్యపు ఊకను త్రొక్కరాదు

న సంహతాభ్యాం పాణిభ్యాం కండూయేదాత్మనః శిర
న స్పృశేచ్చైతదుచ్ఛిష్టో న చ స్నాయాద్వినా శిరః (4

రెండు చేతులతోను తల గోకికొనకూడదు ఎంగిలిచేతులతో త ముట్టుకొనకూడదు శిరస్సును విడిచి కేవలము కంఠస్నానము చే రాదు. (శిరస్నానము ఆరోగ్యభంగకరమైనపుడు కంఠస్నానము చేసి కర్మానుష్ఠానము చేసికొనవచ్చునని జాబాలి వచనము)

నాక్షైః క్రీడేత్కదాచిత్తు స్వయం నోపానహౌ హరేత్
శయనస్థో న భుంజీత న పాణిస్థం న చాసనే (4

ఎప్పుడును పాచికలు (జూదము) ఆడకూడదు పరిహాస కొరకుకూడ ఆడకూడదు పాదరక్షలను చేతితో మోసికొనిపోరాదు [మీద కూర్చుండి యేమియు తినరాదు చేతిలో భోజ్యవస్తువును పెట్టి కొంచెము కొంచెముగా తినుచుండుట కూడదు ఆసనముమీద పెట్టి యే వస్తువును తినరాదు

సర్వం చ తిలసంబద్ధం నాద్యాదస్తమితే రవౌ
న చ నగ్నశ్శయీతేహ న చోచ్ఛిష్టః క్వచిద్వ్రజేత్ (4

రాత్రిపూట నువ్వులతో గూడిన యే వస్తువును భుజింపరాదు విహీనుడై శయనింపరాదు ఎంగిలితో ఎక్కడకును వెళ్ళరాదు

ఆర్ద్రపాదస్తు భుంజీత నార్ద్రపాదస్తు సంవిశేత్
ఆర్ద్రపాదస్తు భుంజానో దీర్ఘమాయు రవాప్నుయాత్ (4

తడిగానున్న కాళ్ళుగలవాడై భోజనము చేయవలయును ః వలన దీర్ఘాయువు కల్గును తడికాళ్ళతో పండుకొనరాదు

భోజనవిధి

ఉపవిశ్యశ్శుచిర్ద్విజో నిత్య మన్నమద్యాత్సమాహితః
భుక్త్వాచోప స్పృశేత్సమ్య గద్భిఃఖానిచ సంస్పృశేత్ (2

బ్రాహ్మణుడు భోజనమునకు పూర్వమునను పరమందును ఆచమ
చేసి ఉదకముతో శిరస్సులో నున్న ఘ్రాణచక్షు శ్రోత్రాదింద్రియ
ను స్పృశింపవలయును

పూజయేదశనం నిత్య మద్యాచ్చైతదకుత్సయన్
దృష్ట్వా హృష్యేత్ప్రసీదేచ్చ ప్రతినందేచ్చ సర్వశః
పూజితం హ్యశనం నిత్యం బలమూర్జం చ యచ్ఛతి
అపూజితం తు తద్భుక్తముభయం నాశయేదిదమ్ (2.54 55)

ఎల్లప్పుడును అన్నమును పూజింపవలయును నిందింపకూడదు
మును చూచి సంతోషమును ప్రసన్నతను పొందవలయును అభి
ంపవలయును (ఈ యన్నమువలన ప్రాణధారణ సాధ్యమగు
్రదను భావము నుంచుకొనవలయునని అదిత్యపురాణము చెప్పు
్రది ఈ 4 పనీ ప్రాణాహుతుల రూపముగా శిష్టాచారములో వ్యక్త
చున్నది దేవతానివేదితము కాకుండ అన్నము భుజింపరాదని
ంతరమున చెప్పబడినది) పూజింపబడినదియై అన్నము బలమును
ర్యమును ఇచ్చును పూజింపబడనిదై యీ రెంటిని నాశనము
పను

నోచ్ఛిష్టం కస్యచిద్దద్యాన్నాద్యాచ్చైవ తథాన్తరా
న చైవాత్యశనం కుర్యాన్న చోచ్ఛిష్టః క్వచిద్వ్రజేత్
అనారోగ్య మనాయుష్య మస్వర్గ్యం చాతి భోజనమ్
అపుణ్యం లోకవిద్విష్టం తస్మాత్తత్పరి వర్జయేత్ (2 57 58)

ఎంగిలి ఎవరికిని పెట్టకూడదు పగటి భోజనమునకును రాత్రి
నమునకును నడుమ భుజింపకూడదు ఎక్కువ భుజింపకూడదు అతి
నము ఆయురారోగ్యములకు భంగకరము స్వర్గప్రతిబంధకము
పహము లోకగర్హితము ఎంగిలితో వెక్కడకును వెళ్ళకూడదు.
లితో నుండి బ్రాహ్మణుని గోవును అగ్నిని తాకరాదు మరియు
్యచంద్ర నక్షత్రాదులను చూడరాదు (4 42)

యద్వేష్టిత శిరాభుంక్తే యద్భుఙ్క్తే దక్షిణాముఖః
సోపానత్కశ్చ యద్భుఙ్క్తే సర్వం విద్యాత్తదాసురమ్ (౬-2

తలకు గుడ్డకట్టుకొనికాని కాలిజోడుతోకాని భుజింపరాదు దక్షి
ముఖముగా భుజింపరాదు (తూర్పు ముఖముగా భుజించుట మంచి
బ్రాహ్మణు అన్నము తినుచుండగా పంది కాని కోడి కాని కుక్క
ఋతుమతి స్త్రీ కాని నపుంసకుడు కాని చూడకూడదు అన్నము పంది వా
చూచుటచే చెడిపోవును కోడియొక్క రెక్కల గాలి తగులుటచే చెడు
కుక్క చూపువడుటచే చెడును

అభక్ష్యములు

లశునం గుంజనం చైవ పలాండుం కవకానిచ
అభక్ష్యాణి ద్విజాతీనా మమేధ్య ప్రభవానిచ (

వెల్లుల్లి నీరుల్లి చిన్నఉల్లి కుక్కగొడుగులు అమేధ్యవ
పెరిగిన కూరలు వీనిని తినకూడదు; ముఖ్యముగా బ్రాహ్మణులు
కూడదు

లోహితాన్ వృక్షనిర్యాసాన్ వృశ్చనప్రభవాం స్తథా
శేలుం గవ్యం చ పేయూషం ప్రయత్నేన వివర్జయేత్

చెట్లయొక్క ఎఱ్ఱని చిగురును చెట్లకు గాటుపెట్టగా వ
ఎ రంగు చిగురునైనను తినకూడదు. అదలి మెంతి అవుజున్ను
అభక్ష్యములు

సముత్పత్తిం చ మాంసస్య వధబంధౌ చ దేహినామ్
ప్రసమీక్ష్య నివర్తేత సర్వమాంసస్య భక్షణాత్ (

ప్రాణిహింస వలననేకాని మాంసమురాదని తెలిసికొని ప్రా
వధబంధములను గల్గించుట యెంత పాపమో గ్రహించి మానవుడు
మాంసములను పరిత్యజింపవలెను

అనిర్దశాయా గోః క్షీర మౌష్ట్రమైక శఫం తథా
ఆవికం సంధినీక్షీరం వివత్సాయాశ్చ గో పయః (

ఈనిన పదిదినములలోపున గోవుయొక్కయు ఒంటెయొక్కయు యొక్కయు పాలను త్రాగరాదు ఎదపోయిన పశువుయొక్కయు క చనిపోయిన గోవుయొక్క పాలనుకూడ త్రాగరాదు

ఆరణ్యానాం చ సర్వేషాం మృగాణాం మాహిషం వినా
స్త్రీక్షీరం చైవ వర్జ్యాని సర్వశుక్తాని చైవ హి (5-9)

పులుపెక్కు వంతకాలను ఆగి అరణ్యకపశువు పాలను త్రాగరాదు స్త్రీక్షీరమునకు కూడ ఈ నిషేధము వర్తించును గేదెపాలకు వర్తిం చ

సంవత్సరస్యైకమపి చరేత్కృచ్ఛ్రం ద్విజోత్తమ
అజ్ఞాతభుక్తశుద్ధ్యర్థం జ్ఞాతస్య తు విశేషతః (5-21)

తెలియకుండగనే తినకూడని వస్తువులను తినుట సంభవించును కావున బ్రాహ్మణుడు సంవత్సరమున కొకసారి కృచ్ఛ్రప్రాజాపత్య వ్రతమును చేసికొనవలయును తెలియబడిన అన్నదోషమునకు ప్రత్యేక ప్రాయశ్చిత్తములను చేసికొనవలయును

అభోజ్యమన్నం నాత్తవ్య మాత్మనః శుద్ధిమిచ్ఛతా
అజ్ఞానభుక్తం తూత్తార్యం శోధ్యం వా ప్యాశుశోధనైః (11-160

పరిశుద్ధిని కోరువాడు అభోజ్యాన్నమును తినరాదు ఒకవేళ తెలియక తిన్నచో వమనము చేసికొనవలయును అది సాధ్యము కానిచో నతడు ప్రాయశ్చిత్తము చేసికొనవలయును చండాల దృష్టాన్నము అపరపరప్పృష్టాన్నమును కూడ అభోజ్యములని మనువు చె డు (3-239)

పంక్తిబాహ్యత

అపాంక్త్యదానే యో దాతుర్భవ త్యూర్ధ్వం ఫలోదయః
దైవే హవిషి పిత్ర్యే వా తత్ప్రవక్ష్యామ్యశేషతః (3-169

సత్పురుషులతో కలసి పంక్తిలో భోజనము చేయుటకు అర్హత లేనివారు కొందరు కలరు వారు సాధారణ సంఘములలోనే సమావం

భోజనమున కనర్హులు అటివారికి దైవపిత్రృకర్మలలో భోజనము పె
మరింత నిషిద్ధము (3-70) అన్నకు వివాహముకాకుండ తాను వివాహ
చేసికొన్నవాడు మద్యపానాదులు చేసినవాడు కుష్ఠరోగి అతికోపన
వము కలవాడు శత్రువు వేటగాడు మున్నగువారు అపాంక్తేయు

పంక్తిపావనులు

అగ్ర్యా స్సర్వేషు వేదేషు సర్వప్రవచనేషు చ
శ్రోత్రియాన్వయ జాశ్చైవ విజ్ఞేయాః పంక్తిపావనాః (3-1

బ్రాహ్మణుల భోజనపంక్తిలో అపాంక్తేయులు తెలియబడక
గానీ యుందురేమో యను శంకతో పంక్తిపావనులను కూర్చుండబెట్ట
మంచిది పంక్తిని పవిత్రము చేయగల వారెవరనగా చతుర్వేదవ
లోను తదరప్రవచనముల య శ్రేష్ఠులు శ్రోత్రియవంశములో పు
వారు త్రిణాచికేతమను వేదభాగమును చక్కగా అధ్యయనము చే
వారు అగ్నిహోత్రి త్రిసువర్ణపాఠకుడు షడంగవేత్త బ్రాహ్మ
హము వలన జన్మించినవాడు నూరేండ్ల వయస్సు గలవాడు సహ
గోదానము చేసినవాడు ఇట చెప్పబడిన లక్షణములు వేదాధ్యయ
సంపత్తితో కూడుకొన్నవ్వాడు మాత్రమే పంక్తిపావనత్వమును క
దును

స్పృశింపరాని అవయవములు

ఊర్ధ్వం నాభేర్యానిఖాని తాని మేధ్యాని సర్వశః
యాన్యధస్తాన్య మేధ్యాని దేహాచ్చైవ మలాశ్చ్యుతాః (5-౧

అనాతురః స్వానిఖాని న స్పృశేద నిమిత్తత
రోమాణి చ రహస్యాని సర్వాణ్యేవ వివర్జయేత్ (4-14

నాభికి పైనున్న అవయవములన్నియు పవిత్రములు కాన
వానిని స్పృశించినను అపరిశుద్ధి కలుగదు. నాభికి క్రిందిభాగము
అపరిశుద్ధములు వానిని స్పృశించుటో అపరిశుద్ధి కలుగును దేహమ
నుండి వచ్చు మలములన్నియు అపరిశుద్ధములు

ఆరోగ్యముగా నున్నవాడు కేశములను నేత్ర శ్రోత్రాదీంద్రియ
అకారణముగా స్పృశింపరాదు

సంధ్యానిద్ర కూడదు

సూర్యేణ హ్యభినిర్ముక్తః శయానో భ్యుదితశ్చయః
ప్రాయశ్చిత్తమ కుర్వాణో యుక్తః స్యాన్మహతైనసా (2 221)

సూర్యోదయ సూర్యాస్తమయములందు నిద్రపోవువాడు మహా
ం పొందును అటివాడు ప్రాయశ్చిత్తము చేసికొనవలయును

శుద్ధికరములు

సర్వేషామేవ శౌచానా మర్థశౌచం పరం స్మృతమ్
యోఽ ర్థేశుచిర్హి స శుచిర్న మృద్వారి శుచిశ్శుచిః (5-106)

అన్నివిధములైన శౌచములకంటె అర్థశౌచము గొప్పది (అనగా
సమార్గముచేత ధనము సంపాదింపబడుట సర్వోత్తమమైన
ను కల్గించును) ధనవిషయములో శుచియైనవాడే నిజముగా
నవాడు మన్ను నీరు మున్నగు వానితో తోముకొనుటవలన
పరిశుద్ధి యంత గొప్పదికాదు.

అద్భిర్గాత్రాణి శుద్ధ్యన్తి మనః సత్యేన శుద్ధ్యతి
విద్యాతపోభ్యాం భూతాత్మా బుద్ధిర్జ్ఞానేన శుద్ధ్యతి (5 109)

మాలిన్యము పొందిన శరీరము నీటిచే పరిశుద్ధ మగును మురికి
కములగల నది వేగముగా ప్రవహించుటవలన శుద్ధమగును
ు సత్యముచేత శుద్ధమగును జీవాత్మ బ్రహ్మవిద్యచేతను
చేతను శుద్ధి పొందును బుద్ధి జ్ఞానముచేత శుద్ధ మగును

జ్ఞానం తపోఽగ్నిరాహారో మృన్మనో వార్యుపాంజనమ్
వాయుః కర్మార్కకాలౌ చ శుద్ధేః కర్తౄణి దేహినామ్ (5-105)

బ్రహ్మజ్ఞానము అంతఃకరణమునకు శుద్ధిని గల్గించును తపస్సు
లు మున్నగువారికి శుద్ధిని కలించును అగ్ని మైలపడిన

శుండలు మున్నగువానికి శుద్ధిని కల్గించును దేవతలకు అర్పింపగా
లిన హవిస్సు భక్షించువారికి శుద్ధిని కలిగించును మంచిమనస్సు
నకు పవిత్రత కల్గించును నీరు బహువస్తువులకు శుద్ధిని కల్గించ
అలుకుట నేలకు శుద్ధిని గల్గించును అపవిత్రులై పోయినవారికి క
కర్మానుష్ఠానములు శుద్ధిని కలించును కాలము గడచుట కూడ కొని
శుద్ధిని కల్గించును కాలము కొన్నివిధములైన వాయువులు వీచుట
శుద్ధిని గల్గించును కొన్ని సందర్భములలో సూర్యసందర్శనము
కల్గించును

> క్షాంత్యాశుద్ధ్యంతి విద్వాంసో దానేనా కార్యకారిణః
> ప్రచ్ఛన్నపాపా జప్యేన తపసా వేదవిత్తమాః (వి-

విద్వాంసులు ఓర్పుచేత పరిశుద్ధులగుదురు కూడనిపనులు చే
వారు దానమువలన కొంతవరకు శుద్ధిని పొందుదురు అట్లే ర
పాపములు చేసినవారు మంత్రజపమువలన శుద్ధిని పొందుదురు

> నిర్లేపం కాంచనం భాండ మద్భిరేవ విశుద్ధ్యతి
> అబ్జమశ్మమయం చైవ రాజతం చా నుపస్కృతమ్ (వి-

ఉచ్ఛిష్ట మంటుకొనకున్నచో బంగారము శంఖము రాళ్ల
వీనికి సంబంధించిన వస్తువులు నీటితో కడుగుటవలననే శుద్ధిని పొం
(ఉచ్ఛిష్ట మంటుకొన్నను మసిపటినను వెండి బంగారములు నీటి
నిప్పుతోను శుద్ధి పొందును)

> ద్రవ్యాణాం చైవ సర్వేషాం శుద్ధిరుత్పవనం స్మృతమ్
> ప్రోక్షణం సంహతానాం చ దారవాణాం చ తక్షణమ్ (వి-

కాకి కోడి మున్నగువానిచె స్పృశింపబడిన ఘృతాదికై లవ
కులతో ఉత్పవనము చేయుటవలన శుద్ధి కలుగును శయ్యా ముఖ
వానికి శుద్ధి కలుగవలెనన్నచో నీటిని చల్లవలయును కఱ్ఱతో చేయ
వానికి ఎక్కువ మాలిన్య మంటుకొన్నచో పై భాగమును చెక్కివే
వలన శుద్ధి కలుగును (వస్త్రములను నీటితో కడుపుటవలన శుద్ధి క
నని స్థలాంతరమున చెప్పబడినది)

ణ్మూత్రోత్సర్గ శుద్ధ్యర్థం మృద్వార్యాదేయ మర్థవత్
హికానాం మలానాం చ శుద్ధిషు ద్వాదశస్వపి (5.135)

లమూత్రములను విడిచిన పిమ్మట ఆ యవయవములను మట్టి
టితోను శుద్ధిచేయవలయును (దేహమునుండి బయటకు వచ్చు
మున్నగు మిగిలిన పది మలములలోను రక్తము మున్నగు
సృద్వారుల రెండింటితోను శ్లేష్మము మున్నగువానికి కేవలము
ం శుద్ధి కలుగును)

కృత్వా మూత్రం పురీషం వా ఖాన్యాచాంత ఉపస్పృశేత్
వేదమధ్యేష్యమాణశ్చ అన్నమశ్నంశ్చ సర్వదా (5.138)

మలమూత్రముల యనంతరము పైని చెప్పబడినట్లు శౌచమును
) ఆచమనము చేసి నేత్రములను శ్రోత్రములను నాసికారంధ్ర
ం స్పృశింపవలయును వేదాధ్యయనము చేయుటకును భోజ
కును పూర్వము కూడ ఇట్లే చేయవలెను

నిద్రనుండి లేచిన పిమ్మట తుమ్మిన పిమ్మట భోజనమునకు
నిష్ఠీవనమునకు పిమ్మట నీరు త్రాగిన పిమ్మట ఆచమనము
లయును

స్నానము

న స్నాన మాచరేద్భుక్త్వా నాతురో న మహానిశి
న వాసోభి సహాజస్రం నావిజ్ఞాతే జలాశయే (4 129)

భోజనము చేసిన పిమ్మట స్నానము చేయకూడదు రోగియై
మాచరించకూడదు అర్ధరాత్రియందు స్నానము చేయకూడదు
ప్పగా వస్త్రములు వేసికొని స్నానము చేయరాదు పరిచితముకాని
లో స్నానము చేయకూడదు

నదీషు దేవఖాతేషు తటాకేషు సరస్సు చ
స్నానం సమాచరేన్నిత్యం గర్తప్రస్రవణేషు చ (4.203)

నదులయందును దేవతలచే నిర్మింపబడిన తటాకములందును రస్సులయందును ఇతర జలాశయములయందును స్నానము చేయ. లయును

ఒట్టు పెట్టుకొనకూడదు

న వృథాశపథం కుర్యాత్ స్వల్పే ఽప్యర్థే నరో బుధః
వృథా హి శపథం కుర్వన్ ప్రేత్యచేహ చ నశ్యతి (8 11

వ్యర్థముగా ఒట్టు పెట్టుకొనకూడదు చిన్నవిషయములకు గూ ట్టు పెట్టుకొనగూడదు అట్లు పెట్టుకొనుచో ఇహపర లోకములలో హా గ్గును

మాంగల్యకరములు

మంగళాచార యుక్తానాం నిత్యం చ ప్రయతాత్మనామ్
జపతాం జుహ్వతాం చైవ వినిపాతో న విద్యతే (4.146

అభీష్టకార్యసిద్ధి కొరకు గోరోచనాది ధారణము గావించుట గు వాది సదాచారములను గల్గియుండుట ఇంద్రియ నిగ్రహము బాహ్యాభ్యంతర శౌచమును గల్గియుండుట గాయత్ర్యాది జపము గావి చుట శాస్త్రీయమైన హోమము నాచరించుట ఈ ధర్మములందుం వారికి ఎన్నటికిని పతనము కలుగదు

జీవితములో ఆశాభంగములు కలిగినను దారిద్ర్యాదు లనుభవిం లసి వచ్చినను ఇక నా బ్రతుకు ఇంతియే యని మానవుడు ని స్పృహపడి తన్ను తా నవమానించుకొనరాదు యావజ్జీవము శ్రమను కోరుచు అది తనకు దుర్లభము కాదను భావముతో నుండవలయును

నాత్మాన మవమన్యేత పూర్వాభిరసమృద్ధిభిః
ఆమృత్యోః శ్రియమన్విచ్ఛేన్ నైనాం మన్యేత దుర్లభామ్ (4.137

పూర్వాహ్ణ కర్తవ్యములు

మైత్రం ప్రసాధనం స్నానం దంతధావన మంజనమ్
పూర్వాహ్ణ ఏవ కుర్వీత దేవతానాం చ పూజనమ్ (4.152

ము మలోత్సర్జనము అలంకారము దంతధావనము
గానుట దేవతాపూజనము వీటిని ప్రొద్దుటిపూటనే చేయవల
ంధ్యాహ్నమునకు పూర్వముననే చేయవలయును)

ందాచారము లెన్నియో మనుస్మృతిలోను ఇతర స్మృతుల
ప్పబడుచున్నవి వీనిని పాటించుటచే శుభప్రాప్తి అశుభనివార
ము ఆచారములకు కాని అనాచారములకు కాని చెప్పబడిన
ములు సమగ్రములని తలంపరాదు చెప్పబడని ఫలములు
ను కొన్నివల్ల శుభాశుభఫలములు నిర్దేశింపబడవు కూడ
లకు రజస్తమోగుణములను తగించి సత్త్వగుణమును వృద్ధి
స్వభావము కలదు. అట్లే దురాచారములకు సత్త్వగుణముమ
స్తమోగుణములను పెంచు స్వభావము కలదు ఎంత
గా పైకి తన్నట్టువానికైనను ఈ లక్షణము కలదు వెను
చిరకాలమునకు కాని సుఖదుఃఖరూప ఫలము వీనికి గల
శ్యఫలమే ఫలమని తలంపరాదు మరియు దృశ్యఫలములు
ను మనకు దృష్టములగుట లేదు గ్రహణసమయములలో
ాడరాదని మనువు నిషేధించినాడు (4-37) గ్రహణసమయ
ర్యుని చూచుటవలన అంధత్వము రావచ్చునని ఆధునిక
ులు చెప్పుచున్నారు వీ రీ సంగతిని కనిపెట్టక పూర్వము
ు అప్రమాణమును కనిపెటిన తర్వాత ప్రమాణముమకాదు.
ముసు కనిపెటగల్గుటతోను కనిపెట్టజాలక పోవుటతోను నిమి
ండ స్మృతివచన మెప్పుడును శ్రేయస్సాధకమే యగును

ంలందు చెట్లక్రింద నుండరాదనియు దూరముగా నుండ
యు మనుస్మృతి చెప్పుచున్నది (4-37) ఈ విషయములో
న మిట్లు చెప్పుచున్నది పగటిపూట చెట్లు బొగ్గుపులుసు
ు ప్రాణవాయువును విడచును కావున చెట్టువద్దనుండు
ండి బయటకువచ్చు బొగుపులుసుగాలి హరించి[illegible]
లముగా ప్రాణవాయువు లభించును రా[illegible]రదు వృక్ష
ణవాయువుని పీల్చుకొనుచు బొగ్గుపులుసు[illegible]ని బయుటకు[illegible]

విడచుము కావున చెట్టువద్దనుండుట పగటిపూట లాభకరము
హానికరము ఇట్లు మనువచనమును సైన్సు సమర్థించుచు
సమర్థనముమీదనే మనువచన ప్రామాణ్య మాధారపడియున్న
రాదు సైన్సు ఈ సంగతిని కనిపెట్టుటకు పూర్వమునను మ
శిరోధార్యమే నేడును శిరోధార్యమే అట్లే మనువు చెప్పిన
ములు మనము వాని ఔచిత్యానౌచిత్యములను తెలిసికొనగల్గిన
కొనజాలక పోయినను ప్రమాణములే యగును



4 ఆధ్యాత్మిక సాధనలు

మనువు ప్రదర్శించిన కల్యాణమార్గము ఐహికాముష్మిక సు హేతుకము మాత్రమే కాక ఆత్మవికాస హేతువుకూడ నని గుర్తింపదగును ంతఃకరణమును నిర్మలము గావించుకొనుటకును మోక్షార్హత కూర్చుకొనుటకును మానవు డవలంబింపవలసిన సాధనముల ననేకము ను మనువు నిర్దేశించినాడు మచ్చునకు కొన్నింటిని సమీక్షింతము

ఇంద్రియ నిగ్రహము

ఇంద్రియాణాం ప్రసంగేన దోషమృచ్ఛ త్యసంశయమ్
సన్నియమ్య తు తాన్యేవ తతః సిద్ధిం నియచ్ఛతి (2-9

త్వగింద్రియమును స్పర్శమీదకును నేత్రేంద్రియమును రూపమ ుదకును జిహ్వేంద్రియమును రుచిమీదకును ఘ్రాణేంద్రియము ాసనమీదకును శ్రోత్రేంద్రియమును శబ్దముమీదకును ఆసక్తితో ప్ర ంపజేయుట వలనను మనస్సును చపలముగ నుంచుకొనుట వలన ానవుడు తప్పక దోషమును పొందును వానిని నిగ్రహించుకొను ాత్త్ర మపురుషార్థసిద్ధిని మోక్షమును గూడ పొందగలడు

న జాతు కామః కామానా ముపభోగేన శామ్యతి
హవిషా కృష్ణవర్త్మేవ భూయ ఏవాభివర్ధతే (2

భోగముల ననుభవించుట వలన కోరిక చల్లారదు పైగా ొందుచునే యుండును అగ్నిహోత్రములో హవిస్సును వేయుట అగ్ని ఆరిపోవుటకు బదులుగా వృద్ధియే చెందును గదా!

యశ్చైతాన్ ప్రాప్నుయాత్సర్వాన్ యశ్చైతాన్కేవలాం స్త్య
ప్రాపణాత్సర్వ కామానాం పరిత్యాగో విశిష్యతే (2

ఒకడు కోరిన భోగముల నన్నిటిని పొందవచ్చును మరొ అన్ని భోగములపట్లను ఉపేక్షాభావముతో నుండవచ్చును ఆ రి

కంటె ఈ యుపేక్షాభావము గలవాడు గొప్పవాడు భోగములను
టకంటె వాని నుపేక్షించుట యొక్కువది ఏలయన భోగములను
నవాడు వానిని అనుభవించు సాధనములను సంపాదించుకొనుటలో
వలసి యుండును మరియు ఆ భోగములు ముగిసిపోవునపుడు
ములు పొందును భోగముల నుపేక్షించువానికి ఈ బాధ లేదు
ల్లప్పుడును ప్రశాంతముగానే యుండును

న తథైతాని శక్యన్తే సన్నియన్తు మసేవయా
విషయేషు ప్రజుష్టాని యథా జ్ఞానేన నిత్యశ (౨-౯౬)

విషయానుభవములో నున్న ఇంద్రియములను నిగ్రహించుటకు
మార్గములు కలవు

1 ఇంద్రియములను విషయముల చెంతకు పోనీయకుండుట
యభోగములు క్షణికములనియు శరీరము అస్థి రక్త మజ్జాది
మనియు నిరంతరము భావించుచుండుట ఈ రెండవదానివలన
ంపబడినంతగ నింద్రియములు మొదటిదానివలన నిగ్రహింప
ఏలయన విషయములు దగరలేకపోయినను మనస్సు వానిపై
ంచుట సంభవించును జ్ఞానమువలన విషయములవల్ల మన
కూడ ఉపేక్షాభావ మేర్పడును

వేదాస్త్యాగశ్చ యజ్ఞాశ్చ నియమాశ్చ తపాంసి చ
న విప్రదుష్టభావస్య సిద్ధిం గచ్ఛన్తి కర్హిచిత్ (౨-౯౭)

వేదములు త్యాగము యజ్ఞములు నియమములు తపస్సులు
గాభిలాషచే దూషితమైన మనస్సుగల వానికి ఫలింపవు.

శ్రుత్వా స్పృష్ట్వాచ దృష్ట్వాచ భుక్త్వా ఘ్రాత్వాచ యో నర
న హృష్యతి గ్లాయతి వా సవిజ్ఞేయో జితేంద్రియ (౨-౯౮)

బ్దములను వినుచును వస్తువులను స్పృశించుచును రూపములను
చును రుచుల నాస్వాదించుచును వాసనల నాఘ్రాణించుచును
ఏ మానవుడు సంతోషింపడో బాధపడడో వాడు జితేంద్రియుడుగా
ందగినవాడు

ఇంద్రియాణాం తు సర్వేషాం యద్యేకం క్షరతీంద్రియమ్
తేనాస్య క్షరతి ప్రజ్ఞా ధృతేః పాదాదివోదకమ్ (2-99)

త్వక్చక్షుర్జిహ్వాఘ్రాణ శ్రోత్రేంద్రియములలో నే యొక్క యింద్రి
విషయము మీదికి ప్రవహించినను మానవుని ప్రజ్ఞ జారిపోవును
ఏ తిత్తికి చిల్లుపడునో ఆ చిల్లునుండి తోలునగల నీరెట్ల తిత్తి
నంతయు కారిపోవును అట్లే ఒక యింద్రియమునుండి ప్రజ్ఞ
మానవుడు తత్త్వజ్ఞానరహితు డగును

వశే కృత్వేంద్రియగ్రామం సంయమ్య చ మనస్తథా
సర్వాన్ సంసాధయేదర్థానక్షిణ్వన్ యోగతస్తనుమ్ (2-100)

ఇంద్రియములను స్వాధీనము చేసికొని మనస్సును కూడ నిగ్ర
హించువాడును ఉపాయముచేత శరీరమును పీడించుకొనని వాడును
పురుషార్థములను సాధించుకొనవచ్చును

కావున మానవుడు మనస్సును వాక్కును శరీరమును విచ్చల
విడియరాదు వానిని అణచిపెట్టి ధర్మమార్గములో నడుపుకొన
వలెను ఎవ డిట్లు మనోదండమును వాగ్దండమును కాయదండ
గలిగి వానిని శిక్షించుకొనునో వాడు త్రిదండియని చెప్పబడును
కామక్రోధములను జయించి మోక్షార్హతను పొందును

వాగ్దండోऽథ మనోదండః కాయదండస్తథైవ చ
యస్యైతే నిహితా బుద్ధౌ త్రిదండీతి స ఉచ్యతే (12-10)

వేదాభ్యాసస్తపో జ్ఞానమింద్రియాణాం చ సంయమః
అహింసా గురుసేవా చ నిఃశ్రేయసకరం పరమ్ (12-83)

వేదాభ్యాసము తపస్సు జ్ఞానము ఇంద్రియనిగ్రహము అహింస
సేవ ఇవి మోక్షము నొసంగును

సర్వేషామపి చైతేషా మాత్మజ్ఞానం పరం స్మృతమ్
తద్ధ్యగ్ర్యం సర్వవిద్యానాం ప్రాప్యతే హ్యమృతం తతః (6-89)

ఈ యన్నింటిలోను ఆత్మజ్ఞానము గొప్పది దానివలన అమృ
తము లభించును అది సర్వవిద్యలలోను శ్రేష్ఠము

నిత్యనైమిత్తిక కర్మలు

బ్రాహ్మముహూర్తమందు నిద్రనుండి లేవగానే ధర్మార్థములఁ
గురించి యాలోచింపవలయును (అనగా ధర్మమునకు విరుద్ధము కా
విధమున అర్థార్జనము గావించుట యెట్లో ధనముచే ధర్మము నెట్లు జ
రింపవలయునో ఆలోచింపవలయును) మరియు ఏ పని చేయుటవ
నెంత అర్థము లభించునో యెంతధర్మము సంపాదించినట్లగునో బాగు
నాలోచించుకొని ధర్మార్థములకు సహాయపడని శరీరక్లేశకరములగు
పనులను విడుచుటకును ధర్మార్థముల యభివృద్ధికి తోడ్పడు పనుల
గావించుకొనుటకును నిశ్చయించుకొనవలయును మరియు నా స
యమున వేదశాస్త్రార్థము నాలోచింపవలయును (వేదము కర్మబ్రహ్మో
భయాత్మకము కావున పరమాత్మతత్త్వమును గురించియు ధర్మతత్త్వ
మును గురించియు నాలోచింపవలయును)

> బ్రాహ్మే ముహూర్తే బుధ్యేత ధర్మార్థౌ చానుచింతయేత్
> కాయక్లేశాంశ్చ తన్మూలాన్ వేదతత్త్వార్థమేవచ (4-9

ఇట్లు ఆత్మతత్త్వమును గురించియు ధర్మమును గురించియుఁ
గొంత చింతించిన పిమ్మటనే నిత్యకర్మానుష్ఠానము లోనికిని పిమ్మ
టసమస్త వ్యవహారములలోనికిని దిగవలయు ననుటచే ఆత్మసాధన అ
మనపాయిగా హృదయములో నుండవలయునని స్పష్టమగుచున్నది

జ్ఞానవైరాగ్యములకు ప్రతిబంధకమైన అంతఃకరణ మాలిన్యము
క్షాళనముచేయు శక్తి నిత్యకర్మానుష్ఠానమునకు గలదు స్నానస
సంధ్య జపము హోమము బ్రహ్మయజ్ఞము దేవపూజ ఆతిథ్యవ
వైశ్వదేవము అనునవి నిత్యకర్మలు

తల్లిదండ్రులనుండి జన్మతోనే సంక్రమించు బీజసంబంధమైనట్టియు
గర్భసంబంధమైనట్టియు పాపము గర్భాధాన పుంసవన సీమంతోన్న
యన జాతకర్మ నామకరణాన్నప్రాశ నోపనయన వేదవ్రత గోదాన
స్నాతక వివాహము లనెడు సంస్కారములచేత పోగొట్టుకొనదగినది

> గార్భైర్హోమైర్జాతకర్మ చౌడమౌంజీ నిబంధనైః
> బైజికం గార్భికం చైనో ద్విజానా మపమృజ్యతే (2 27

।దాధ్యయనముచేతను వ్రతములచేతను హోమములచేతను త్రైవిద్య వ్రతముచేతను బ్రహ్మచర్యములో దేవర్షి పితృతర్పణాత్మక యజ్ఞముచేతను గృహస్థాశ్రమములో పుత్రోత్పాదనముచేతను మహాయజ్ఞములచేతను జ్యోతిష్టోమాది క్రతువులచేతను ఈ శరీరము (యాత్మ) బ్రహ్మప్రాప్తికి అర్హతకలది యగుచున్నది

।కాదశ్యాదితిథుల గ్రహణాది సమయములలోను ఆచరింపదగిన ం పితృకర్మలను నైమిత్తికములే యైనను అవశ్యాచరణీయ చెప్పబడినవి దైవకార్య పితృకార్యములకు సంఘర్షణమువచ్చి ద్విజులు పితృకార్యమునకే అగ్రస్థానము నీయవలయునని చెప్పుచున్నాడు

దైవకార్యా ద్విజాతీనాం పితృకార్యం విశిష్యతే (3-203)

శ్రేయస్కరము లైనవారు నిత్యనైమిత్తిక కర్మలను శ్రద్ధతో చుటో ప్రత్యవాయ నివారణమే కాక పాపక్షయముకూడ కల్గును

ఈ గ్రంథములో ఆచారప్రకరణము-లో తెలుపబడిన ఆహారశుద్ధి గు సంశములుకూడ అంతఃకరణశుద్ధిని కల్గించుటద్వారా ఆధ్యా కాధనమునకు తోడ్పడకలవు. అట్లే సమాజ వ్యవస్థాప్రకరణములో డిన గురుసేవాది ధర్మములు చిత్తమునకు శుత్తి అను కల్గిందును

కము తమ వరములకును ఆశ్రమములకును విహితములైన కర్మ ష్కామముగా ఆచరించువారు పరమపదమును పొందుట కద్ద రు (వర్ణాశ్రమ ధర్మములను గూర్చి కొంత విపుల విచారమును ందామతము లో గావించినాను కావున నిట నా ప్రసంగమును ము

సత్యము

అనత్యము ఆత్మద్రోహము సత్యప్రాముఖ్యమును తెల్పు నీ శ్లోకములో ఆత్మనః శబ్దప్రయోగము గమనింప దగినది

యో ఒన్యథా సంత మాత్మాన మన్యథా సత్సుభాషతే
స పాపకృత్త మోలోకే స్తేన ఆత్మాపహారక (4 25

అసత్యమాడువాడు తన మనస్సేరీతిగా నున్నదో యా రీతిగాక మరొకరీతిగా తన యాత్మను పైకి రానిచ్చుచున్నాడు. అసత్యము నితరులను మోసగించితినని వాడు తలచుచున్నాడు కాని యథార్థము తన యాత్మను తానే అపహరించుచున్నాడు. కనుక వాడు పాపులలోని పాపాత్ముడు.

వాచ్యర్థా నిహితా స్సర్వే వాఙ్మూలా వాగ్వినిస్సృతాః
తాం తు యస్తేన యే ద్వాచం స సర్వస్తేయ కృన్నరః
(4-25

అన్ని వస్తువులును శబ్దములయందే యున్నవి. శబ్దములే మూలముగా కలవి. శబ్దముల నుండియే వెల్లడి యగుచున్నవి. అట్టి వాకు నెవడు అపహరించునో (అసత్యముగా వల్కునో) వాడు అన్నివిధములై దొంగతనమును చేసినవా డగును.

ధనశుద్ధి

అన్నశుద్ధి కేవలము బాహ్యశౌచముమీదనే యాధారపడియుండదు. అన్నమే కాదు మన మనుభవించు సమస్త వస్తువులును దోషరహితము లుగా నుండవలయునన్నచో నవి న్యాయమార్గములో సంపాదింపబ డియుండవలయును. అన్యాయముగా సంపాదింపబడిన ధనముతో అను భవింపబడు అన్నాదులు అంతఃకరణమునకు మాలిన్యమును గల్గించును. పాపము పోవుటకై ఎవరైనను దానము చేయగా వచ్చిన ధనమున కూడ నీ పాపము అంటుకొనియుండును. అట్టి అన్యాయ ధనము నెవ రానీయరాదు. ఒకవేళ తెలియక రానిచ్చుచో తెలియగానే విడిచిపె ట్టవలయును. కొంత అనుభవింపబడిన తర్వాత తెలిసినచో జపముచేతః తపస్సుచేతను అంతఃకరణశుద్ధిని గావించుకొనవలయును.

యద్గర్హితే నార్జయంతి కర్మణా బ్రాహ్మణా ధనమ్
తస్యోత్సర్గేణ శుద్ధ్యన్తి జప్యేన తపసైవ చ (1 19

దానము చేయబడినను పాపాత్ముని ధనమును గ్రహింపరాదు యొక్క పాపములు దత్త ద్రవ్యముద్వారా ప్రతిగ్రహీతకు సంక్రమిం రాజైనను పరిధి లుబ్ధుడును పాపియునైనచో అతని ధన ము గ్రహింపరాదు.

యో రాజ్ఞః ప్రతిగృహ్ణాతి లుబ్ధస్యోచ్ఛాస్త్రవర్తినః
స పర్యాయేణ యాతీమాన్ నరకానేక వింశతిమ్ (4-87)

సాధారణముగా కూడ ప్రతిగ్రహము పాపజనకము విద్యాతప ల చేతనే యీ పాపము పోగలదు విద్యాతపస్సులు లేనివాడు ప్రతి ము చేయుటచో రాతిపడవ నెక్కినవానివలె మునిగిపోవును

అతపాస్త్వనధీయానః ప్రతిగ్రహరుచిర్ద్విజః
అంభస్యశ్మప్లవే నేవ తేన సహ మజ్జతి (4-190)

బ్రాహ్మణునకు ప్రతిగ్రహాధికార మున్నను విద్యాతపస్సులులేనిచో గ్రహము పాపజనకమగును విద్యాతపస్సు లున్నవాడుకూడ ప్రతి ముచలన తేజస్సును కోల్పోవును

ప్రతిగ్రహ సమర్థోపి ప్రసంగం తత్ర వర్జయేత్
ప్రతిగ్రహేణ హ్యస్యాశు బ్రాహ్మంతేజః ప్రణశ్యతి (4 186)

కావున సమర్థుడైన వాడుకూడ ప్రతిగ్రహము చేయకుండుట మేలు

హృదయ మార్దవము

మెత్తని స్వభావమును ఇంద్రియ నిగ్రహమును దాతృత్వమును దృఢవ్రతుడయి క్రూరులతో స్నేహము చేయక ఎవరికిని హింస ంపక యుండు మానవుడు స్వర్గమును జయించును

దృఢకారీ మృదుర్దాంతః క్రూరాచారైరసంవసన్
అహింస్రోదమదానాభ్యాం జయేత్స్వర్గం తథా వ్రతః (4 46)

పరలోకము లేదను బుద్ధిని వేదనిందను దేవతాదూషణమును షమును దంభమును దురభిమానమును కోపమును క్రూరత్వ ను విడిచిపెటవలయును

నాస్తిక్యం వేదనిందాం చ దేవతానాం చ కుత్సనమ్
ద్వేషం దంభం చ మానం చ క్రోధం తైక్ష్ణ్యం చ వర్జయేత్
(4-163)

వేదాభ్యాసము

వేద మేవాభ్యసే న్నిత్యం యథాకాల మతంద్రితః
తం హ్యస్యాహుః పరం ధర్మ ముపధర్మో౽న్య ఉచ్యతే
(4-147)

బ్రాహ్మణుడు నిత్యము వేదాభ్యాసము చేయుచుండవలయును ముఖ్యముగా అవసరమునకు తగినట్లు శ్రేయోహేతుకములయిన మంత్రములను జపించుచుండవలయును ఇదియే బ్రాహ్మణునకు సర్వోత్కృష్టమైన ధర్మము మిగిలిన ధర్మమంతయు దీనికి లోబడినది

వేదాభ్యాసేన సతతం శౌచేన తపసైవ చ
అద్రోహేణ చ భూతానాం జాతిం స్మరతి పౌర్వికీమ్ (4 149)

బ్రాహ్మణుడు వేదాభ్యాసము చేయుటచేతను శుచిగా నుండుటచేతను తపస్సు చేయుటచేతను ఏ ప్రాణికిని ద్రోహము చేయకుండుటచేతను పూర్వజన్మ జ్ఞానమును పొందగల్గును

పౌర్వికీం సంస్మరన్ జాతిం బ్రహ్మైవాభ్యసతే పునః
బ్రహ్మాభ్యాసేన చాజస్ర మనంతం సుఖమశ్నుతే (4 148)

పూర్వజన్మను స్మరించుటవలన సంసారమందు రోతపుట్టి మోక్షమును కోరి తిరిగి వేదాధ్యయనమును చేయును నిరంతరము వేదాభ్యాసము చేయుటవలన మోక్షానందమును పొందును

ఇట్లు వేదాభ్యాస మొక గొప్ప యాధ్యాత్మిక సాధనముగా పేర్కొనబడినది

యథైధస్తేజసా వహ్నిః ప్రాప్తం నిర్దహతి క్షణాత్
తథా జ్ఞానాగ్నినా పాపం సర్వం దహతి వేదవిత్ (11 24

అగ్ని యే రీతిగా కట్టెపుల్లలను తగులబెట్టునో యట్లే వేదవిదుడు పమును జ్ఞానాగ్నిచేత తగులబెట్టును

ప్రాయశ్చిత్తములు

పాపము చేసినవాడు తనపాపము నితరులకు చెప్పుకొనుటచేతను శ్చాత్తాప పడుటచేతను ఉగ్రతపస్సుచేతను లేదా గాయత్ర్యాది మహా ంత్ర జపముచేతను దానముచేతను పరిశుద్ధి నొందును

యథా యథా నరో ధర్మం స్వయంకృత్వానుభాషతే
తథా తథా త్వచేవాహిస్త్తే నాధర్మేణ ముచ్యతే (11.228)

నరుడు తాను చేసిన అధర్మము నెంతగా చెప్పుకొనునో అంతగా డు పాము కుబుసముచేత విడువబడునట్లు ఆ యధర్మముచేత విడువ డును

కృత్వా పాపం హి సంతప్య తస్మా త్పాపా త్ప్రముచ్యతే
నైవం కుర్యాం పునరితి నివృత్త్యా పూయతే తు సః (11.230)

పాపముచేత పశ్చాత్తాపపడువాడు ఆ పాపమునుండి విముక్తు గును ఇక నెన్నడును ఇట్లు చేయను అని నిశ్చయించుకొని రూతడు పాపమునుండి మరలి పవిత్రు డగును

ఏవం సంచిన్త్య మనసా ప్రేత్యకర్మ ఫలోదయమ్
మనోవాఙ్మూర్తిభిర్నిత్యం శుభం వ కర్మసమాచరేత్ (11.231)

ఈ రీతిగా మానవుడు తాను చేయు ఫలమును గూర్చి విచారించి నోవాక్కాయములచేత యెల్లప్పుడును శుభకర్మనే ఆచరింపవలయును

అజ్ఞానాద్యది వా జ్ఞానా త్కృత్వా కర్మ విగర్హితమ్
తస్మా ద్విముక్తి మన్విచ్ఛన్ ద్వితీయం న సమాచరేత్ (11.232

తెలిసికాని తెలియకకాని చెడ్డపనిని చేసినవాడు దానినుండి విముక్తిని పొందగోరునో తిరిగి అటి పనిని చేయకూడదు ప్రాయశ్చిత్తము చేసికొనవచ్చును కదా యని పాపము నాచరించుట గర్హితము

పాపావనోదనమునకును అంత కరణశుద్ధికిని మనుస్మృతిలో బహువిధములైన ప్రాయశ్చిత్తములు చెప్పబడినవి అందు కృచ్ఛ్రసాంతపన మొకటి

గోమూత్రం గోమయం క్షీరం దధి సర్పిః కుశోదకమ్
ఏకరాత్రోపవాసశ్చ కృచ్ఛ్రం సాంతపనం స్మృతమ్ 11 212

గోమూత్రము గోమయము గోక్షీరము గోదధి గోఘృతము కోదకము కలిపి లోపలకు తీసికొనవలయును ఆనాడు మరేమియు నరాదు మరునాడు పూర్తిగా నుపవాసము చేయవలయును

ప్రాణాపధిక ప్రాయశ్చిత్తములు కొన్ని కలవు వ్యాహృతులతోను ఓంకారముతోను కూడుకొన్న పదునారు ప్రాణాయామములను నెల దినములు నిత్యము చేయుచో మహాదోషములు కూడ బోవును

సవ్యాహృతి ప్రణవకాః ప్రాణాయామాస్తు షోడశ
అపి భ్రూణహణం మాసాత్పునన్త్యహరహః కృతాః (11 248)

తాను చేసిన పాపములను పైకి చెప్పుటచేతను పశ్చాత్తాపపడుటను తపస్సుచేతను వేదపఠనముచేతను దానముచేతను పాపమోచనము కలుగును

ఖ్యాపనేనానుతాపేన తపసా ఒధ్యయనేనచ
పాపకృన్ముచ్యతే పాపాత్ తథా దానేన చాపది (11 227)

అహింస

ఆధ్యాత్మిక సాధనములలో ముఖ్యమైనది అహింస సన్యాసి సర్వమును పరిత్యజించినను అహింసావ్రతమును మాత్రము పరిత్యజించవలదని చెప్పబడినది

ఇంద్రియాణాం నిరోధేన రాగ ద్వేష క్షయేణ చ
అహింసయా చ భూతానా మమృతత్వాయ కల్పతే (6-60)

ఇంద్రియ నిగ్రహముచేతను రాగద్వేష పరిత్యాగముచేతను గాతములపట్లను అహింస నవలంబించుటచేతను అమృతత్వము నగును

యో బంధన వధక్లేశాన్ ప్రాణినాం న చికీర్షతి
స సర్వస్య హితప్రేప్సుః సుఖ మత్యంత మశ్నుతే (5-46)

ఎవడు ప్రాణులను ఏధించుటకుగాని బంధించుటకుగాని బాధ పెట్టుటకుగాని యిష్టపడడో యెవడెల్ల ప్రాణులకును హితము కోరునో అనంతమైన (మోక్ష) సుఖమును పొందును

ఆహారము కొఱకుగూడ ప్రాణులను హింసింపకూడదు

అనుమన్తా విశసితా నిహన్తా క్రయవిక్రయీ
సంస్కర్తా చోపహర్తా చ ఖాదకశ్చేతి ఘాతుకాః (5-51)

మాంసమును తినువాడు పెట్టినవారు వండినవాడు అమ్మిన ప్రాణిని చంపినవాడు అవయవములను విడదీసినవాడు అనుమ వాడు అందరును చంపినట్లే

యో ఽహింసకాని భూతాని హినస్త్యాత్మ సుఖేచ్ఛయా
స జీవంశ్చ మృతశ్చైవ న క్వచి త్సుఖమేధతే (5-45)

హింసను గల్గింపని ప్రాణులను (జంతువులను గాని మనుష్యులను గాని) సుఖముకొఱకు హింసించువారు జీవన్మృతులని చెప్పదగిన అట్టి వారికి ఇహపరములలో సుఖ ముండదు ఆత్మరక్షణ పర ములకొఱకు శస్త్రము తీయుట దోషము కాదని మనువు చెప్పె నుడు (5-49 50)

అహింసయేంద్రియాసంగై ర్వైదికై శ్చైవ కర్మభిః
తపసశ్చరణై శ్చోగ్రై స్సాధయన్తీహ తత్పదమ్ (6-75)

అహింసచేతను విషయసంగ పరిత్యాగముచేతను వైదికకర్మల చుగ్రతపస్సులచేతను బ్రహ్మపదమును పొందుదురు

సర్వధర్మములలోను సత్యాహింసలకు మనువు అగ్రస్థానమునిః
యున్నాడని ఇదివరకు చూచియుంటిమి హింసలేకుండా బ్రతుకగలః
నడచునపుడు క్రిమికీటకాదులు చనిపోవుట లేదా? శాకములలో ప్రాణ
లేదా? ఇత్యాది తర్కములకు మనుస్మృతిలో సమాధానము కల
ఈ ప్రశ్నలకు వెనుకనున్న భావము ఈ హింసను చేయుచున్నపు
హింస నెందులకు చేయరాదు? అనునది మనువు చెప్పిన దేమః
పరపీడనము నెంత తక్కువగా చేసిన నంత మంచిది బొత్తిగా చే
కుండుట సర్వోత్తమము

అద్రోహేణైవ భూతానా మల్పద్రోహేణవా పునః (4

(వృత్తిసంపాదనపరముగా చెప్పబడిన యీ యంశము ఇతర
యములకు కూడ వర్తించును)

కావున ధార్మికు డెప్పుడును ఇంతకంటె తక్కువహింస సాధ్య
కాదా? యను నాలోచనములో నుండవలయునే కాని కొంత హి
అనివార్యముగా జరుగుచున్నందున మరికొంత హింసను ఎందుకుచే
కూడదు? అను నాలోచన చేయరాదు

గాయత్రీజపము

గాయత్రి మూడు వేదముల సారము ఓంకారముతోడను భూ
భువః సువ అను వ్యాహృతులతోడను గూడిన గాయత్రిని సం
సమయములో జపించు విప్రుడు మూడు వేదములను అధ్యయన
చేసిన పుణ్యమును బొందును ఇట్లు జపము చేయనివాడు వేదాధ్య
నము చేసియున్నను అధ్యయనఫలమును బొందడు అధ్యయన
చేయనివాడు కూడ నిట్టి జపమువలన మహాపుణ్యము బొందును

ఏతదక్షర మేతాం చ జపన్ వ్యాహృతి పూర్వికామ్
సంధ్యయో ర్వేదవిద్విప్రో వేదపుణ్యేన యుజ్యతే (2

సంధ్యాసమయములలోనే కాక ఇతర సమయములలో క
గాయత్రిని నదీతీరమునను అరణ్యములలోను వేయి పర్యాయము
జపించువాడు కుబుసముచేత పాము విడువబడునట్లు పాపముచేత వి
బడును

సహస్రకృత్వస్త్వభ్యస్య బహిరేతత్త్రికం ద్విజః
మహతో ఒప్యేనసో మాసాత్ త్వచేవాహి ర్విముచ్యతే (2-79)

యో ఒధీయతే ఒహన్యహన్యేతాం త్రీణివర్షాణ్యతంద్రితః
బ్రహ్మ పరమభ్యేతి వాయుభూతః ఖమూర్తిమాన్ (2-82)

ఎవడు గాయత్రీ మంత్రమును అశ్రద్ధలేనివాడై మూడు సంవత్స ప్రతిదినము జపించుచునే యుండునో వాడు వాయువువలె సంచరించు శక్తిగలవాడై బ్రహ్మరూప యగును

ఏకాక్షరం పరం బ్రహ్మ ప్రాణాయామాః పరం తపః
సావిత్ర్యాస్తు పరం నాస్తి మౌనాత్సత్యం విశిష్యతే (2-83)

ఓంకారము పరబ్రహ్మప్రాప్తి సాధనము ప్రణవవ్యాహృతి శిర గలిగిన త్రిరావృత్తి గాయత్రితో కూడిన ప్రాణాయామములే స్సు గాయత్రికంటె గొప్పమంత్రము లేదు

జపవిశేషములు

విధియజ్ఞా జ్జపయజ్ఞో విశిష్టో దశభిర్గుణైః
ఉపాంశుస్స్యా చ్ఛతగుణః సాహస్రో మానసః స్మృతః (2-85)

దర్శపూర్ణమాసాది యజ్ఞములకంటె జపము పదిరెట్లు గొప్పది ఆ ను __కి ఉచ్చరింపబడు జపముకంటె ప్రక్కనున్న వానికి కూడ ఖ్ఖ చేయబడు ఉపాంశుజపము నూరురెట్లు గొప్పది ఉపాం శు పెదవులు జిహ్వ కదలకుండునట్లు చేయబడు మానసజపము గొప్పది (అయినను మానసజపము చేయుశక్తి గలుగు చికమును విడువరాదు) ఈ జపవిశేషములుకూడ యజ్ఞములే

జప్యేనైవతు సంసిధ్యే ద్బ్రాహ్మణో నాత్ర సంశయః
కుర్యాదన్యన్న వా కుర్యాన్మైత్రో బ్రాహ్మణ ఉచ్యతే (2-87)

బ్రాహ్మణుడు యాగములు మున్నగువానిని చేయకపోయినను జపనే మోక్షార్హతను పొందును యాగములో పశుహింసయున్నది యిలో నదికూడ లేదు. కావున యాగముకంటె జపము విశేషము

గలది యాగము కూడ వేదవిహిత మగుటచే దానిని నిషేధించుట వింపదు నహి నిందాన్యాయము గా నిచట జనముయొక్క స్తుత్యము చెప్పబడినది ఇచట యాగనింద ఉదేశింపబడలేదు

కామము

ఆత్మకల్యాణమునకు ప్రతిబంధకమైన కామము త్యాజ్యము కాని యత్యంత జడదు ఖాత్మకమైన సంసారమునుండి దాటించ స్వరూపమైన పరమాత్మను పొందవలయునను కోరి తత్సిద్ధికై వేదోక్త సాధనముల నవలంబింపవలయు ననుకాం మాత్రము త్యాజ్యములు కావు

> కామాత్మతా న ప్రశస్తా నచై వేహాస్త్య కామతా
> కామ్యోహి వేదాధిగమః కర్మయోగశ్చ వైదికః

కోరికలను గల్గియుండుట మంచిదికాదు కాని పొత్తిగా కా లను వీడుట యనునది యుండదు వేదమును నేర్చుట వేదాముని ప్రవర్తించుటకూడ కోరికకు సంబంధించినదే కాని యట్టి కోరికలు ములు కావు వేదోక్త కర్మ నిష్కామముగా నాచరింపబడుచో నది శుద్ధిద్వారా మోక్షహేతు వగును కావున నటి కర్మయోగము కూడ విషయికమే యనుకొని వదలరాదు

దానము

> యత్కించదపి దాతవ్యం యాచితే నానసూయయా
> ఉత్పత్స్యతే హి తత్పాత్రం యత్తారయతి సర్వత (4

వచ్చి యడిగినవానికి అంతో యింతో యిచ్చి తీరవలెను దానమునందు అభ్యాసము గలవానికి ఎవ్వటికైనను సంసారము తరింపజేయగల పుణ్యాత్ముడు ప్రతిగ్రహీతగా లభింపగలడు

> సర్వేషా మేవ దానానాం బ్రహ్మదానం విశిష్యతే
> వార్యన్నగో మహీవాస స్తిలకాంచన సర్పిషామ్ (

గో భూదానాదు లన్నిటికంటెను వేదదానము (వేదాధ్యాప గొప్పది

ఇతరుల చెప్పుకొనరకు చెప్పుకొనుటవలన దానఫలము తగ్గిపోవును

యజ్ఞో ఒనృతేన క్షరతి తపః క్షరతి విస్మయాత్
ఆయుర్విప్రాపవాదేన దానం చ పరికీర్తనాత్ (4.237)

అసత్య మాడుటచే యజ్ఞముచేసిన ఫలము తగ్గిపోవును ఎంత
ప్ప చేసినాను ! అని తన తపస్సువల్ల తానే ఆశ్చర్యపడుటచే తపః
ు తగ్గును విప్రులను నిందించుటవలన ఆయువు తగ్గును చేసిన
ము గొప్పకొఱకు చెప్పుకొనుటవలన దానఫలము తగ్గును దానమును
కొను గౌరవముతోను చేయవలయును

యో ఒర్చితం ప్రతిగృహ్ణాతి దదాత్యర్చిత మేవచ
తావుభౌ గచ్ఛతః స్వర్గం నరకం తు విపర్యయే (4.235)

ప్రతిగ్రహీతను పూజించుచునే దానము చేయవలయును అట్లు
ఒబడిన దానమునే గ్రహింపవలయును ప్రతిగ్రహీతవల్ల గౌరవ రహి
ంగా దానము చేసినవాడును ఆ దానమును పటినవాడును గూడ
కమున కేగెదరు

సక్రమముగా చేయబడిన దానమునకు దాతయొక్క సంకల్పము
సరించి ఫల ముండును

యేన యేన తు భావేన యద్యద్దానం ప్రయచ్ఛతి
తత్తత్తేనైవ భావేన ప్రాప్నోతి ప్రతిపూజితః (4.234)

స్వర్గము కావలయునను కోరికతో దానము చేసినవానికి స్వర్గ
మే వచ్చును అన్నసమృద్ధిని కోరి దానము చేసినవాని కదియే
ంచును మోక్షమునే కోరి దానము చేయువానికి మోక్షార్హతయే
గును

తపస్సు

ఆధ్యాత్మిక బలము సొసగగల వానిలో తపస్సు శ్రేష్ఠమైనది
సాధ్యములన్నియు తపస్సువలన సాధ్యము లగును

యదుస్తరం యద్దురాపం యద్దుర్గం యచ్చ దుష్కరమ్
సర్వం తు తపసాసాధ్యం తపో హి దురతిక్రమమ్ (11 238)

ఏది దాట శక్యముకానిదో యేది పొంద శక్యముకానిదో యేది ం౭ శక్యముకానిదో యేది చేయ శక్యముకానిదో అదియంతయు స్సుచేత సాధింపబడును తపస్సు నేదియు మించజాలదు

కావున చిత్తశాంతిని వైరాగ్యమును మోక్షమునుకోరు ముముక్షు స్సుచేయుట ఉంచదగును కామ్యములుకూడ తపస్సుచే సాధింప ను సాధారణములయిన తపస్సులలో చాంద్రాయణవ్రత మొకటి తిను ఆహారము పదునాలుగు కబళములగుచో మాసములో కృష్ణ క్షము మొదలు 14 దినములు దినమున కొక ముద్దచొప్పున తగ్గిం అమావాస్యనాడు గంజి త్రాగి రెండవపక్షమున క్రమముగా దిన కొక ముద్దచొప్పున ఆహారమును హెచ్చుచేయుచు పౌర్ణమినాడు గంజిమాత్రమే తీసికొనవలయును

ఇట్టి తపస్సులు అంతఃకరణమును నిర్మల మొనరించి ఆత్మవిజ్ఞా ను గల్గించి ఉపనిషదర్థమును ప్రత్యక్షజ్ఞానగోచరము గావించును

భక్తిమార్గము

సంధ్యావందన జపహోమాదులు కర్మలేయైనను భక్తికి సంబం వని కావు అనియు నీశ్వరారాధన పద్ధతులే అనేక శేషములను పద్ధతికూడ మనువునకు సమ్మతమే సృష్టి స్థితి లయములకు పరమే ంతే కారణమనియు పరమేశ్వర సంకల్పానుసారమే సర్వము నడచు దనియు మనువు ప్రథమాధ్యాయములో విపులముగా చెప్పియు డు భక్తిమార్గములో ప్రముఖస్థానము పొందిన దేవతావిగ్రహారాధ కూడ మనువునకు సమ్మతము పర్వదినములలో దేవాలయములు దేవతాదర్శనము చేసికొనవలయునని చెప్పబడినది

దైవతాన్యభిగచ్ఛేత్తు ధార్మికాంశ్చ ద్విజోత్తమాన్
ఈశ్వరం చైవ రక్షార్థం గురూనేవచ పర్వసు (4 153)

పర్వదినములలో దైవతములను ధార్మిక బ్రాహ్మణులను గురువు రాజును దర్శించి తనకు క్షేమమును సంపాదించుకొనవలయును

దేవతావిగ్రహములకు తాకుక అర్చించు పద్ధతికూడ మనుస్మృతిలో యున్నది దేవాలయాదులలో దేవతల కర్పింపబడిన ధనమును ంవాడు పాపాత్ముడని చెప్పబడినది

దేవస్వం బ్రాహ్మణస్వం వా లోభే నోపహినస్తి యః
ప పాపాత్మా పరంలోకే గృధ్రోచ్ఛిష్టేన జీవతి (11-26)

దేవాలయములలో దీపములు మొదలగు దానముకూడ కొన్ని సంద ంలో విధింపబడినది (7-20) దేవతానింద నిషేధింపబడినది

నాస్తిక్యం వేదనిందాం చ దేవతానాం చ కుత్సనమ్
ద్వేషం దంభం చ మానం చ క్రోధం తైక్ష్ణ్యం చ వర్జయేత్
(4-163)

నాస్తికము లేదను భావమును పొందరాదు వేదమును నిందింప దేవతలను దూషింపరాదు, ద్వేషమును దంభమును దురభి మును కోపమును ఇతరులపై మండిపడుటను విడిచి పెట్టవల

ట్లు మనుస్మృతి ప్రధానముగా కర్మమార్గ ప్రతిపాదకమేయైనను ం విషయములై యున్న భక్తివిధాయక వచనములు భక్తిమార్గము శ్రేయస్సాధనత్వమును నిరూపించుచున్నవి

యమములు – నియమములు

కరణశుద్ధముయిన బ్రహ్మచర్యము దయ శీతోష్ణాదులను నిందా నములను ఓర్పుకొను శక్తి (క్షాంతి) పరమేశ్వర ధ్యానము ఆరవము (కౌటిల్యము లేకుండుట) అహింస, ఇతరుల పహరింపకుండుట మధురముగా మాట్లాడుట ప్రవర్తించుట ం నిగ్రహము ఇవి యమము అనబడును

స్నానము మౌనము ఉపవాసము యాగము చేయుట వేద ం, బ్రహ్మచర్యము గురుశుశ్రూష శౌచము కోపము లేకుండుట యులవట్ల ఏమరపాటు లేకుండుట ఇవి నియమము అనబడును

[ఈ నియమములు యాజ్ఞవల్క్య స్మృతిలో (3 312
పేర్కొనబడినవి

బ్రహ్మచర్యం దయాక్షాంతి ర్ధ్యానం సత్య మకల్కతా
అహింసా౽స్తేయ మాధుర్యే దమశ్చేతి యమాః స్మృతాః
స్నానం మౌనోపవాసేజ్యా స్వాధ్యాయోపస్థ నిగ్రహౌ
నియమా గురుశుశ్రూషా శౌచా క్రోధా ప్రమాదతాః]

యమములు నియమములు కూడ పాటింప దగినవే య నియమములకంటె యమములు ముఖ్యము అనియు నియమం పాటించినను యమములను పాటింపనిచో మానవుడు పతిత నగునియు మనువు చెప్పుచున్నాడు

యమాన్ సేవేత సతతం ననిత్యం నియమాన్ బుధ
యమాన్ పతత్య కుర్వాణో నియమాన్ కేవలాన్ భజన్ (

మనుస్మృతి వ్యాఖ్యాతయైన కల్లూకభట్ట సందర్భమున యుదాహరణము నిచ్చియున్నాడు స్నానము అహింస రెండింటిలో దేనినో యొకదానిని వదలుకొనవలసిన సందర్భమున స్నానమునే వదలుకొననలయును కాని అహింసను వదలుకొన అని యాతడు చెప్పియున్నాడు స్నానము నియమములోనిది (యమములోనిది

యోగాభ్యాసము

మనువు నిర్దేశించిన ఆధ్యాత్మికసాధనలలో యోగాభ్యాస (

దహ్యన్తే ధ్మాయమానానాం ధాతూనాం హి యథా మలా
తథేంద్రియాణాం దహ్యన్తే దోషాః ప్రాణస్య నిగ్రహాత్

అగ్నిచే కాల్చబడుటవలన బంగారము మున్నగు ధాతువు(న్యము పోవునట్లు ప్రాణాయామమువలన మనస్సుయొక్కయు దింద్రియముల యొక్కయు దోషములు పోవును

ప్రాణాయామై ర్దహే ద్దోషాన్ ధారణాభిశ్చ కిల్బిషమ్
ప్రత్యాహారేణ సంసర్గాన్ ధ్యానేనా నీశ్వరాన్ గుణాన్

ప్రాణాయామముచేత రాగద్వేషాది దోషములను పోగొట్టుకొన వలెను. మనస్సును పవిత్ర లక్ష్యమందు నిలబెట్టుటచేత పాపమును పోకొన వలయును. ప్రత్యాహారముచేత ఇంద్రియములను శబ్దాదులనుండి వెనుకకు లాగి విషయసంపర్కములను నివారించ వలయును. కామక్రోధాదిపరమేశ్వర వ్యతిరిక్త గుణములను పోగొట్ట వలయును.

ఉచ్చావచేషు భూతేషు దుర్జ్ఞేయా మకృతాత్మభిః
ధ్యానయోగేన సంపశ్యే ద్గతి మస్యాంతరాత్మన (గీ 73)

ఈ జీవునకు దేవాద్యుత్తమ జన్మలును పశ్వాది నికృష్టజన్మలును కల్గుచున్నవో తెలిసికొనుటకు హృదయసంస్కారము లేనివారు అన ధ్యానయోగము గలవారు సమర్థులు. ధ్యానముచే అట్టి జీవగతు తెలిసికొన్నవాడు బ్రహ్మజ్ఞానవిముఖుడు కాదగును.

ఉపసంహారము

సమ్యగ్దర్శన సంపన్నః కర్మభి ర్న నిబధ్యతే
దర్శనేన విహీనస్తు సంసారం ప్రతిపద్యతే (6.74)

బ్రహ్మసాక్షాత్కారము కల్గినవాడు కర్మలచేత బంధింపబడడు (వాని సంచితకర్మ జ్ఞానముచే నశించును. ఆగామికర్మయు అణగిపోవునే కాని ఎంక తెత్తదు. ప్రారబ్ధము కూడ దేహావసానముతో ముగిసిపోవును) వానికి తిరిగి జన్మలేదు. బ్రహ్మసాక్షాత్కారము కలుగనివాడు జనన మరణరూప సంసారములోనే యుండును.

బ్రహ్మసాక్షాత్కారము గల్గుటకు పూర్వము అవశ్యముగా నుండగిన చిత్తశుద్ధిని, వైరాగ్యమును గల్గించు కొన్ని సాధనము లీ ప్రకరణములో పేర్కొనబడినవి. మనుస్మృతిలో బ్రహ్మలక్షణములును ఉత్తమ బ్రహ్మవిద్యాధికారి లక్షణములును చరమసాధన స్వరూపమును కూడ

ఉదాత్త శైలిలో వర్ణింపబడియున్నవి కాని యీ తత్ప్రకరణోద్దేశ
పూర్వసాధనములకు మాత్రము పరిమితమై యున్నది ఈ సాధ
నవలంబించువాడు చివరివఱకును పోజాలకపోయినను చేసిన సాధన
వ్యర్థము కాదు ఉత్తరజన్మలలో నది ముందుకు సాగవచ్చును అంతే
కాక ఈ సాధనలన్నియు పాపములను క్షయింపచేసి పుణ్యవృద్ధిని గా
వున నగుటచే మోక్షమువరకు పోజాలని సాధకుడు కూడ దుఃఖములో
దుష్టజన్మలలోను పాపలోకములలోను పడకుండ ఉత్తమజన్మలను ఉ
లోకములను పొంది శుభమార్గములోనే యుండుట సంభవించును కే
మోక్షగ్రంథము కాక ధర్మగ్రంథమగు మనుస్మృతిలో నీ సాధన
ప్రసంగ మీ రీతిగా నుపపన్నమగుచున్నది



గ్రంథోపసంహారము

సంగ్రహముగాను స్పష్టముగాను వేదమతమును ప్రతిపాదించు గ్రంథములలో మనుస్మృతియు భగవద్గీతయు ఉత్తమోత్తమములు ర్తవ్యాంశములను తెలుపుటలో మనుస్మృతియు ఆత్మానందపథమును రూపించుటలో భగవద్గీతయు విశేషప్రశస్తి బొందినవి మనుస్మృతిలో త్మానంద నిరూపణము లేకపోలేదు, అట్లే భగవద్గీతలో కర్తవ్యాంశ నిరూ ణము లేకపోలేదు ఈ రెండు గ్రంథములును పరస్పర తాత్పర్యపూర ములై కర్మబ్రహ్మనిరూపకములును స్వర్గాపవర్గ ఫలకములైన ప్రత్యక్ష వేదమును ప్రతిబింబింపచేయు నిర్మలదర్పణములుగా నున్నవి

మానవ కల్యాణకారకములైన యీ తద్గ్రంథద్వయము సుహోపదేశ ములవల్ల హెచ్చుమందికి అభిరుచియు వీనికి లోకములో విశేష వ్యాప్తియు గల్గుట కాంక్షించుచు నే నిదివరకు భగవద్గీతాప్రవేశ ము ను అను ధర్మమంజరి ని దిక్ప్రదర్శకమాత్రములను రచించి యున్నాను 2684 శ్లోకములతో విరాజిల్లుచున్న మనుస్మృతి నుండి వశ్యకముగా నుదాహరింపవలసిన శ్లోకములనుగూడ నెన్నికచో విడచి చుట కొకకారణము ఇదివరకే ప్రకటింపబడిన నా యితర గ్రంథము లలో ఆ శ్లోకములు కాని వాని తాత్పర్యము కాని యుల్లేఖింపబడి యుండుట ఈ గ్రంథములో నుదాహరింపబడిన మనువచనములను వివరించుటలో పదానువాద భావానువాద తాత్పర్యనిర్దేశాది పద్ధతులలో నే యొక్కటియు సార్వత్రికముగా ననుసరింపదు కావున నే పద్ధతి యెంట కార్యకారియో యట నా పద్ధతి యవలంబింపబడినది

క్వచి ద్గిరా మాంధ్రపదానువాద
క్వచిత్తు తాత్పర్యనివేదనం చ
క్వచిత్తథా భావనిరూపణం చ
క్వచిచ్చ సంక్షేపత ఏవ సర్వమ్

ధర్మతి

క్వచిత్ స్వతంత్ర ప్రతిపాదనం స్యా
ద్యథా చ మూలానుగుణం తథైవ,
బహుప్రదేశేషు విశేషభావాః
కుల్లూకభట్ట ప్రతిపాదితాశ్చ

స్మృత్యంతరాఖ్యాన సంస్కృతేస్తు
వ్యాఖ్యానరూపేణ చ కించిదుక్తమ్
ఇత్థం మనోర్మార్గదిశం తథాద్యాం
నిర్దిష్టమేవా ఽత్రకృతః ప్రయత్నః

మనుకల్పతరో రేషా
ధర్మప్రసవమంజరీ
స్వగంధేన సమాకృష్య
మూలం నయతు పాఠకమ్



తిరుమల తిరుపతి దేవస్థానముల ముద్రణాలయము

తిరుపతి

ప్ర 3000

T T D Religious Publications Series No 422
Pric Rs. 7 50

blished by Sri D V L.N Murthy I A.S Executive Officer Tirum
Tirupati Devasthanams & Printed at T T.D Press Tirupati
C 3 000-Dt. 31 10-94